మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com
epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిసున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 156 | 04 సోమవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

- ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ
- జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- 10 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పథకానికి ఎసరు పెడుతున్నారని విమర్శ
- విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక




**హైదరాబాద్ : నేషనలిస్ట్ వాయిస్ మే 3**

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు.

మిగతా 10 లో

# కవిత పార్టీపై కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు

- కవితతో పార్టీ ఎవరు పెట్టించారో అందరికీ తెలుసన్న కేఏ పాల్
- అందుకే ఆ పార్టీలో మాజీలు చేరడం లేదని వ్యాఖ్య
- కవిత సీఎం పదవి అడిగితే తండ్రి నిరాకరించారన్న పాల్
- యుద్ధం ఆపేందుకు ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానన్న కేఏ పాల్

**న్యూ ఢిల్లీ నేషనలిస్ట్ వాయిస్ మే 3**



తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కవితపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన కవిత ఏర్పాటు చేసిన పార్టీపై స్పందిస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. ఆమెతో పార్టీని ఎవరు పెట్టించారో అందరికీ తెలుసని, అందుకే మాజీ ప్రజాప్రతినిధులు ఎవరూ ఆ పార్టీలో చేరడం లేదని అన్నారు. అవినీతి, కుటుంబ, కుల పార్టీలను ఎవరూ నమ్మవద్దని కోరారు.ఆమె స్థాపించిన పార్టీ వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని విమర్శించారు. కేవలం తండ్రితో ఉన్న గొడవ కారణంగానే ఆమె పార్టీని ఏర్పాటు చేశారు తప్ప మరో కారణం లేదని అన్నారు. తాను అమెరికా పర్యటనలో బిజీగా ఉన్నానని, అందువల్లే తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించలేకపోయానని పేర్కొన్నారు. గతంలో కవిత తన తండ్రిని ముఖ్యమంత్రి పదవి అడిగారని, అందుకు కేసీఆర్ నిరాకరించారని పేర్కొన్నారు. 2008లోనే కవిత తన వద్దకు వచ్చి పార్టీ కోసం రూ.10 కోట్లు ఇవ్వాలని అడిగారని, తాను రూ.15 కోట్లు ఇవ్వాలనుకున్నానని చెప్పారు. కానీ కవితకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని కేసీఆర్ కోరడంతో ఆగిపోయానని చెప్పారు. తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే కవిత పార్టీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. దోచుకున్న డబ్బుల విషయంలో షర్మిలకు ఎలాగైతే అన్నతో విబేధాలు వచ్చాయో, కవితకు తన కుటుంబంతో అలాగే వచ్చాయని అన్నారు.

మిగతా 10 లో

# ఆధార్ కార్డు డిజైన్ మారుతుందా? కేంద్రం ఏం చెబుతోందంటే...!

- ఆధార్ కార్డు ఫార్మాట్ మారుతుందన్న వార్తల్లో నిజం లేదని కేంద్రం స్పష్టం చేసింది
- ఫొటో, క్యూఆర్ కోడ్‌తో కొత్త కార్డు వస్తుందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం
- ఆధార్ కార్డులో మార్పులు చేసే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు
- వదంతులు నమ్మవద్దని, ప్రజలు గందరగోళానికి గురికావొద్దని సూచన
- అధికారిక సమాచారం కోసం యూఐడీఏఐని సంప్రదించాలని విజ్ఞప్తి




**న్యూ ఢిల్లీ నేషనలిస్ట్ వాయిస్ మే 3**

ఆధార్ కార్డు డిజైన్/ఫార్మాట్ త్వరలో మారబోతోందని, కేవలం ఫోటో, క్యూఆర్ కోడ్‌తో మాత్రమే కొత్త కార్డు అందుబాటులోకి వస్తుందని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సోషల్ మీడియా, కొన్ని వార్తా కథనాల్లో వస్తున్న ఈ ఊహాగానాలను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆదివారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఆధార్ కార్డు రూపురేఖలు మారనున్నాయంటూ వస్తున్న వార్తలు ప్రజల్లో అనవసర గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. "ఆధార్ కార్డులో మార్పులు తీసుకువచ్చే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదు. ప్రస్తుత ఫార్మాట్‌లోనే ఆధార్ కార్డు కొనసాగుతుంది" అని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రజలు నమ్మవద్దని సూచించింది.

# మోదీ సభకు స్వచ్ఛందంగా తరలిరండి

- కనీవినీ ఎరగని రీతిలోసభను సక్సెస్ చేద్దాం
- కరీంనగర్ నుండి అధిక సంఖ్యలో తరలిద్దాం
- సభ సక్సెస్ తో ప్రజల్లోకి బీజేపీ విజయ సంకేతాలు పంపిద్దాం
- బీజేపీ శ్రేణులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు
- జిల్లా పార్టీ నేతలతో బండి సంజయ్ సమావేశం
- కరీంనగర్ లో బీజేపీ జిల్లా కార్యాలయ నూతన భవనానికి కేంద్ర మంత్రి భూమిపూజ
- మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లుసహా ముఖ్య నేతల హాజరు
- జ్యోతినగర్ లో స్థానిక కార్పొరేటర్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



3 లో

# ఘోర అగ్నిప్రమాదం.. 9 మంది మృతి

**హైదరాబాద్ : నేషనలిస్ట్ వాయిస్ మే 3**



దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తూర్పు ఢిల్లీలోని షాహదరా జిల్లా వివేక్ విహార్ ఫేజ్-1లో ఉన్న ఓ నాలుగు అంతస్తుల నివాస భవనంలో ఈరోజు తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

మిగతా 10 లో




**హైదరాబాద్ : నేషనలిస్ట్ వాయిస్ మే 3**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కనుగుట్టలో ఆదివారం ప్రమాదవశాత్తు దాదాపు 100 ఎకరాలకు పైగా జొన్న, మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి అయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు దాదాపు 100 ఎకరాలకు పైగా ఉన్న జొన్న, మొక్కజొన్న పంట ప్రమాదవశాత్తు కాలిపోయింది. పంట పొలాలలో ఉన్న మోటార్లకు ఉన్న కేసింగ్ పైపులు, వైర్లు, పదుల సంఖ్యలో పైపులు కాలిపోవడంతో లక్షల్లో ఆస్థి నష్టం సంభవించిందని బాధిత రైతులు పేర్కొన్నారు. వ్యవసాయ భూములలో ఉన్న పంటలు కాలిపోతున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు, రైతులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఆలుగాలం కష్టపడి చేతికి వచ్చిన జొన్న, మొక్క జొన్న పంటలు రైతుల కండ్ల ముందరే కాలిపోతుండడంతో రైతులు, వారి కుటుంబికులు కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# రైతు వారోత్సవాలు

**హైదరాబాద్ : నేషనలిస్ట్ వాయిస్ మే 3**



రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుండి 9 వరకు రైతు వారోత్సవాలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ వారోత్సవాలు రైతుల ఇంటి వద్దకే చేరే కార్యక్రమంగా రూపొందించామని, రాబోయే వ్యవసాయ సీజన్‌కు రైతుల్లో నమ్మకం పెంపొందించేందుకు దోహదపడుతుందని ఆయన వివరించారు. శాఖల మధ్య సమన్వయం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి రోజును ఒక ప్రత్యేక శాఖకు కేటాయించి కార్యక్రమాలు నిర్వహిస్తామని, మొదటి రోజు మట్టి ఆరోగ్యం, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రెండో రోజు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పంటల విభిన్నీకరణ, మైక్రో ఇరిగేషన్ వంటి అంశాలపై కార్యక్రమాలు జరుగుతాయని, మూడో రోజు సహకార, మార్కెటింగ్ శాఖల ద్వారా మార్కెట్ లింకేజులు, రుణ సదుపాయాలపై వివరాలు అందిస్తామని పేర్కొన్నారు. నాలుగో రోజు యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం, సౌర శక్తి పరిష్కారాలపై ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదో రోజు పశుసంవర్ధక, మత్స్య శాఖలు పశు ఆరోగ్యం, చేపల ఉత్పత్తి పెంపుపై అవగాహన కల్పిస్తాయని, చివరి రోజు సాగునీటి శాఖ వర్షాకాలానికి ముందస్తు చర్యలు, నీటి వనరుల నిర్వహణపై మార్గనిర్దేశనం చేస్తుందని వివరించారు.

# హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష

## ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరి కుంట సుధాకర్ జీ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

శ్రీ వెంకటెశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీలి మాట్లాడుతూ, హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల మరియు ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి–సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ముఖ్య అతిథి శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, మహిళా వక్త తిప్పర్తి రమాదేవి లు మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ




ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్ ,సమితి బాధ్యులు,సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు , హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతాంజలి రోబోటిక్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**అమీన్పూర్ / నేషనలిస్ట్ వాయిస్ :**

గీతాంజలి రోబోటిక్స్ స్కూల్ అమీన్ పూర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో అమీన్ పూర్ ఎంఈఓ టీ. సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ టీ. సుధాకర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం చదువుతోపాటు విద్యార్థుల, తల్లితండ్రుల మరియు సమాజంలోని వ్యక్తుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడంపట్ల పాఠశాల కరెస్పాండంట్ పి. గీతాంజలి రాథోడ్ ని అభినందించారు. పాఠశాల యాజమాన్యం మరిన్ని సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో చర్మ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. మధుకర్, జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీలత, జనరల్ మెడిషిన్ డాక్టర్ ప్రణయ్ సాయి, జనరల్ ఫిజీసియన్ డాక్టర్ వాసుదేవ్, దంతవైద్యులు డాక్టర్ ప్రతాప్, పాల్గొని వైద్య సూచనలు చెసి అవసరం ఉన్న ఆసుపత్రులకు రేఫర్ చేసారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు పాఠశాల కరెస్పాండంట్ గీతాంజలి రాథోడ్ కాలనీ వాసులకు, విద్యార్థుల తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండంట్లు భాస్కర్ రెడ్డి, లోకనాథం, కిషోర్,హజీద్, వైష్ణవి, కాశినాథ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# కూరెళ్ళ లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభను జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా మే 03**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం కూరెళ్ల గ్రామంలో ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభను వ్యవసాయ కూలీలు,ఉపాధి హామీ కార్మికులు,గ్రామీణ పేదలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో ఈనెల 5వ తేదీన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూరు మండల మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక కూలీ,భూమి పోరాటాలు నిర్వహించి వ్యవసాయ కూలీలకు పేదలకు అండగా నిలిచిందని తెలిపారు. గ్రామీణ వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ తిండన్న పెట్టండి, పనన్న చూపండి అనే నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాల ఫలితంగానే 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వచ్చిందని తెలిపారు. ఉపాధి హామీ ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పులు వచ్చి పేదలకు వ్యవసాయ కూలీలకు కాస్త పని దొరుకుతుందని అన్నారు. గ్రామీణ పేదలకు బువ్వ పెట్టి ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ రక్షణ కోసం,సమస్యల పరిష్కారం కోసం,పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని, కూలీ రేట్లు పెంచాలనే ఉద్యమాలు రూపొందించడానికి ఈ మహాసభ నిర్వహిస్తున్నామని ఈ మహాసభలో వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని యాదయ్య కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ వేముల భిక్షం, నాయకులు భాషా బోయిన రాములు,బండ బీరయ్య, మరిపెల్లి మల్లయ్య,భాష బోయిన ఐలయ్య,ఆమనగంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతలకు అధైర్యం వద్దు

- చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తాం
- పెబ్బేరు ,శ్రీరంగాపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు మే03 (నేషనలిస్ట్ వాయిస్ )**

అన్నదాతలు ఎవరు కూడా అధైర్య పడరాదని, వారు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శ్రీరంగాపూర్ , పెబ్బేరు మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్గాన్ని కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్నదాతలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చునని దళారుల మాటలు నమ్మే మోసపోకూడదు అని ఎమ్మెల్యే సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే అన్నదాతలకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా నిర్వాహకులు ప్రత్యేక దృష్టి దృష్టి సారించాలన్నారు. ధాన్యాన్ని విక్రయించిన అన్నదాతల పేర్లను వెంటనే నమోదు చేయాలని వారికి ధాన్యం విక్రయ సొమ్మును వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి,కౌన్సిలర్లు జమ్ములమ్మ, మార్కెట్ డైరెక్టర్లు మోతే రాములు, పెద్దింటి రామకోటి, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి, వెంకటేష్ సాగర్, బూరమోని రాములు యాదవ్, నరేందర్, పెద్దింటి నందీశ్వర్, పెద్దింటి చంద్రయ్య, కావలి బాలస్వామి, దారపోగు వెంకటేష్ కార్యకర్తలు అధికారులు, శ్రీరంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలస్థభం, ప్రజల స్వరాన్ని వినిపించే ప్రతిబింబం,నిజాన్ని నిగ్గు తేల్చే నిశ్శబ్ద తరంగం,సమాజానికి దారి చూపే జ్ఞానదీపం, సత్యం నిలిచేలా,స్వేచ్ఛ నిలబడేలా అక్షరసేద్యం చేస్తున్న పాత్రికేయులందరికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ కూతురి నిశ్చితార్థ వేడుక ఆదివారం హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.



# అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 3**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల 2002–2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా చిన్ననాటి స్నేహితులు ఒకే వేదికపై చేరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ.. ఆనాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ స్నేహితులు గతంలో తమ తోటి స్నేహితుల కష్టసుఖాలను పంచుకొని అనారోగ్యానికి గురైనా, మృతి చెందిన స్నేహితుల కుటుంబాలను స్మరించుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు ఆర్థిక సాయం గా 2003 బ్యాచ్ పేరుతో రూపాయలు 18,500 విలువైన సౌండ్ సిస్టంను అందజేశారు పాఠశాల లో ప్రేయర్ కోసం ఉపయోగ పడుతుందని ఆలోచన హాజరైన పూర్వ ఉపాధ్యాయులు కొనియాడారు. అలాగే పలు సేవా కార్యాక్రమాలు కూడా నిర్వహించారు. అదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని ముక్తకంఠంగా అందరూ తీర్మానించారు. ఈ సందర్భంగా మిత్రులు అలనాడు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాల్లో మునిగిపోయి ఆటాపాటలతో సందడి చేశారు. అనంతరం అప్పటి గురువులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పూర్వ గురువులు మాట్లాడుతూ.. పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరం ఒకే చోట కలుసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రస్తుత పాఠశాల హెడ్మాస్టర్ దూస గోవర్ధన్, పూర్వ హెడ్మాస్టర్ డి శ్రీనివాస్, వెంకన్న సార్, పావని, తిరుమల ,శారద ,భూపతి, కవిత శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు పరామర్శ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన - చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల / నేషనలిస్ట్ వాయిస్ :**

గుమ్మడిదల మండలం అనంతారం గ్రామానికి చెందిన సత్యనారాయణ గౌడ్, కొమ్ము ప్రమీల ఇటీవల మృతి చెందడం పట్ల సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతారం గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇలాంటి విషాద సమయంలో పార్టీ తరపున మరియు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము శ్రీను, ఉపసర్పంచ్ యాదిరెడ్డి, నాయకులు గోపాల్, మహేష్ యాదవ్, లక్ష్మణ్, సాయి గౌడ్, నరసింహ, వెంకటేష్, యాదయ్య, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

గన్నేరువరం మండలంగునుకుల కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అజయ్ వర్మ , పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో, సుప్రీమ్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివ కుమార్ విచ్చేసి ప్రారంభించారు. లండన్‌లో శిక్షణ పొందిన డా. తిరుపతి సిరవేణి ఆధ్వర్యంలో గ్రామస్తులకు బిపి, షుగర్, సి బి పి, ఈ సి జి, పరీక్షలు ఉచితంగా చేసి, మందులు అందజేశారు. ఉదయం ప్రారంభమైన ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనజిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ "న్యాయం, ఆరోగ్యం రెండూ ప్రతి పౌరుడి హక్కు. అని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలనీ, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన. నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్ అజయ్ వర్మ మాట్లాడుతూ, " గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తమ పాలకవర్గం కృషి చేయాలనే ఆలోచనతో ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి మా ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని , కరీంనగర్ వెళ్లలేని పేద ప్రజల కోసమే ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. జిల్లా జడ్జి శివకుమార్ ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించడం సంతోషకరంగా, గర్వంగా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన సుప్రీమ్ హాస్పిటల్స్ యాజమాన్యానికి, డాక్టర్ తిరుపతి కి ధన్యవాదాలు" తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ లింగంపల్లి నాగరాజు ,న్యాయవాదులు తుమ్మ ప్రభాకర్ జేరిపోతుల మహేందర్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న సూర దేవరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 3**

సిరిసిల్ల పట్టణం 12వ వార్డు లో గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు సూర నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూనె శ్రీనివాసు కత్తెరపాకి ఎల్లయ్య నర్మెట శంకర్ నర్మెట సురేష్ ఎర్ర నరసయ్య పరశురాములు తదితరులు పాల్గొన్నారు



# మోదీ సభకు స్వచ్ఛందంగా తరలిరండి

మొదటిపేజీ తరువాయి

- కనీవినీ ఎరగని రీతిలోసభను సక్సెస్ చేద్దాం
- కరీంనగర్ నుండి అధిక సంఖ్యలో తరలిద్దాం
- సభ సక్సెస్ తో ప్రజల్లోకి బీజేపీ విజయ సంకేతాలు పంపిద్దాం
- బీజేపీ శ్రేణులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు
- జిల్లా పార్టీ నేతలతో బండి సంజయ్ సమావేశం
- కరీంనగర్ లో బీజేపీ జిల్లా కార్యాలయ నూతన భవనానికి కేంద్ర మంత్రి భూమిపూజ
- మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లుసహా ముఖ్య నేతల హాజరు
- జ్యోతినగర్ లో స్థానిక కార్పొరేటర్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని జిల్లా పార్టీ నేతలకు సూచించారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని గాయత్రీనగర్ లో బీజేపీ జిల్లా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి బీజేపీ కార్పొరేటర్లతోపాటు జిల్లాలోని పార్టీ నాయకులంతా భారీ ఎత్తున తరలివచ్చారు. వారందరితో కలిసి భూమి పూజ నిర్వహించిన బండి సంజయ్ అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంకెట్ హాలులో జిల్లా మండలాధ్యక్షులు, ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 10న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోదీ సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే సభకు రానున్న నేపథ్యంలో, బహిరంగ విజయవంతం, జన సమీకరణపై ఆయా నేతలతో చర్చించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు, గుగ్గిళ్ల రమేశ్, నల్లాల ఒదెలు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారు. 3వ సారి ప్రధాని పగ్గాలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి బీజేపీ కార్యకర్త స్వచ్ఛందంగా తరలిరావాలి. కరీంనగర్ జిల్లా నుండి వేల సంఖ్యలో జన సమీకరణ చేద్దాం. వేలాది సంఖ్యలో ప్రజలను పరేడ్ మైదానానికి తరలిద్దాం. బీజేపీ నాయకులంతా తమ అనుచరులు, టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలి. ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలి. మీ గ్రామాలు, వార్డులు, మండలాల పరిధిలో వాల్ రైటింగ్ రాయించండి. సభకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్న వారికి తగిన రవాణా, భోజన సౌకర్యాలు కల్పించాలి.





మోదీ సభ సక్సెస్ తో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం తథ్యమనే సంకేతాలు పంపుదాం.

**జ్యోతినగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

కరీంనగర్ లోని జ్యోతినగర్ కేడీఆర్ పార్కు వద్దకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ రావులతో కలిసి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి రూ.16 లక్షల సాధారణ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కేడీఆర్ పార్కు రెండో గేటు వద్ద సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

## కూతురు జన్మదినం మరొకరికి రక్తదానం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 3**




బర్ల రాజు అనే యువకుడు తన యొక్క కూతురు బర్ల ఆర్ణ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయాలని సంకల్పించి, సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌లోని బ్లడ్ బ్యాంక్ లో స్వచ్ఛందంగా 9వ సారి రక్తదానం చేసి మరొకరి ప్రాణాలకు చేయూతనిచ్చాడు.ఈ సందర్భంగా రాజును వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకారపు సుధాకర్ మరియు కమిటీ సభ్యులు ,వైద్యశాల సిబ్బంది అభినందించారు. ఇదే స్ఫూర్తి తో ఆరోగ్యవంతులైన యువకులు రక్తదానం చేయటానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు

## నేడు (మే 3, 2026) ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

**(నేషనలిస్ట్ వాయిస్) మే 03, పినపాక ప్రతినిధి.**




పినపాక నియోజకవర్గం: అశ్వాపురం మండలం లో 'ఈనాడు' శేఖర్ సార్ తెలియని వారు ఉండరు గత 30 ఏండ్లు నుంచి అశ్వాపురం ఈనాడు దినపత్రిక కు విలేకరిగా ఉన్నారు మాకు మంచి మిత్రుడు ఉషోదయ పబ్లిక్ స్కూల్ ద్వారా వెలుగులు నింపిన వారు, ఎంతో నేడు వివిధ హోదా లో ఎక్కడా ఎక్కడో దేశ విదేశాల్లో పనిచేస్తున్నారు. తెలిసిన నాకు మంచి జర్నలిస్టుగా ఎన్నో సమస్యలను వెలుగులోకి తెచ్చి, సమాజానికి మేలు చేయడం చాలా గొప్ప విషయం. ఒక ఉపాధ్యాయుడిగా భావి తరాలను తీర్చిదిద్దుతూనే, జర్నలిస్టుగా సమాజంలోని లోపాలను ప్రశ్నించడం ఆయనలోని సేవా గుణానికి నిదర్శనం.సాధారణంగా ఈనాడు పత్రిక క్షేత్రస్థాయి సమస్యలను వెలుగులోకి తేవడంలో ఎప్పుడూ ముందుంటుంది. అలాంటి విలువలున్న పత్రికలో పనిచేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు.అలాంటి జర్నలిస్ట్ మిత్రులకు ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోచ్ఛవ శుభాకాంక్షలు.

## సమస్య కనిపించగానే పరిష్కారం చూపిన సేవా దృక్పథం

- కరకగూడెంలో ఈదురు గాలులతో రహదారిపై కూలిన చెట్లు...
- యువత మరియు పంచాయతీ సిబ్బందితో కలిసి అడ్డంకులు తొలగించి మార్గాన్ని సరి చేసిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**(నేషనలిస్ట్ వాయిస్) మే 03, పినపాక ప్రతినిధి.**

కరకగూడెం మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాల కారణంగా భట్టుపల్లికరకగూడెం రహదారిపై చెట్లు విరిగి పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకుని వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని యువత మరియు పంచాయతీ సిబ్బందితో కలిసి చెట్లను తొలగించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ యన్.రవి కుమార్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన రహదారిని శుభ్రం చేయించి రాకపోకలను పునరుద్ధరించారు.ఈ సందర్భంగా వారి సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు అధ్యక్షతన ఘనంగా ఐ యన్ టి యు సి ఆవిర్భావధినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరై ఐ యన్ టి యు సి జండాను ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**







ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు. అధ్యక్షతన ఐ యన్ టి యు సి ఆవిర్భావధినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించనైనది.ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఐ యన్ టి యు సి జెండాను ఎగురవేసినారు,అనంతరం జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కార్పొరేటర్ కమర్తపుమురళీ,పాల్వంచ కృష్ణ మరియు ఐ యన్ టి యు సి వివిధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, ఐ యన్ టి యు సి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఐ యన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కొత్తా సీతారాములు కి ఐ యన్ టి యు సి సోదర సోదరీమణులకు ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.నిరంతరం ఐ యన్ టి యు సి శ్రేణులకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ కార్మిక సోదర సోదరీమణులకు ఐ యన్ టి యు సి ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఐ యన్ టి యు సి శ్రేణులకు అందుబాటులో ఉన్నామని,ఎల్లప్పుడూ వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.అనంతరం జిల్లా, నగర ఐ యన్ టి యు సి నూతన కమిటీ బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.తదనంతరం శ్రమశక్తి అవార్డ్ గ్రహీత కొత్తా సీతారాములు, మిషన్ భగీరథ శ్రమశక్తి అవార్డ్ గ్రహీత తలారి రాములు ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు శ్రేణులతో కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వీరితో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, గజ్జి సూర్యనారాయణ మహ్మద్ ఫజల్,కలిమేల భద్రం, కొంగర సంగయ్య,రత్నాకర్,కోసూరి ప్రసాద్ , యం ఎస్ ఎన్ రెడ్డి,సిద్ధాల గణేష్,రంగధం, ఎస్ వి రమణ, హనుమంతరావు, హరిబాబు,రామగిరి సాంబశివరావు,అమ్మాజీ,పూతగాని రమణ, అంజు బేగం,వీరేంద్ర రెడ్డి, సైదులు మరియు వివిధ హోదాలలో ఉన్న ఐ యన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే ఘనంగా చిన్నారుల ప్రతిభకు ప్రోత్సాహం

**పెద్దపల్లి జిల్లా: మే 3 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఇప్పులపల్లి గ్రామంలోని క్రిసెంట్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడితో కళకళలాడుతూ, ఆనంద కిలకిలారావాలతో మార్మోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల చైర్మన్ సయ్యద్ వజహాతుల్లా అయాజ్, మేనేజింగ్ డైరెక్టర్ జమిరొద్దీన్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు మంచి వ్యక్తిత్వ వికాసం, సామాజిక విలువలు, నైతిక గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. కృషి, క్రమశిక్షణ, నిబద్ధత ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు.వేసవి కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధిక ఎండలో బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జంక్ ఫుడ్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండి పుస్తక పఠనం, కథలువ్యాసాలు రాయడం వంటి సృజనాత్మక కార్యకలాపాల్లో పాల్గొనాలని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వారి ఆత్మవిశ్వాసం, ఉత్సాహం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు తమ విజయాలను ఆనందంగా పంచుకుంటూ వేడుకను మరింత స్మరణీయంగా మార్చుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బంగారం కొంటామని వచ్చి కాల్పులు జరిపారు

# అనుకోని దురద్రుష్టకర సంఘటన

- దుండగులను కచ్చితంగా పోలీసులు పట్టుకుంటారనే నమ్మకముంది
- పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు దుండుగుల కోసం గాలిస్తున్నారు
- పీఎంజే జ్యువెల్లర్స్ చోరీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్స్...
- హుటాహుటిన జ్యువెల్లరీ షాపుకు వెళ్లిన కేంద్ర మంత్రి
- చోరీ ఘటనపై ఆరా...
- దుండుగులను అడ్డుకునేందుకు సిబ్బంది చూపిన తెగవ ప్రశంసనీయమన్న బండి సంజయ్
- కాల్పుల ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన చికత్స కోసం హైదరాబాద్ తరలిస్తున్నామని వెల్లడి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

బంగారం కొనుగోలు చేస్తామని పీఎంజే జ్యువెలరీ షాపులోకి చొరబడి కాల్పులు జరిపారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. “అనుకోని సంఘటన ఇది. ఈ ఘటన జరిగే సమయానికి కొద్ది నిమిషాల ముందు ఈ ఏరియాలోనే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న. పోలీసులు కూడా ఉన్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు కరీంనగర్ ను జల్లెడ పడుతున్నారు. దుండగలను కచ్చితంగా పట్టుకుంటారనే నమ్మకం ఉంది”అని తెలిపారు. కరీంనగర్ లోని జ్యోతినగర్ పీఎంజే జ్యువెలరీ షాపు సిబ్బందిపై దుండగుల కాల్పుల ఘటన సమాచారం తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి ఘటన స్థలానికి వెళ్లారు. జ్యువెలరీ షాపులోని సీసీ పుటేజీని పరిశీలించారు. కాల్పుల ఘటనపై షాపు సిబ్బంది వద్ద ఆరా తీశారు. అసలేం జరిగింది అనే అంశంపై అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత పోలీస్ కమిషనర్ తోపాటు స్థానిక పోలీసులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఏమన్నారంటే.... ఇది అనుకోని సంఘటన. అత్యంత దురద్రుష్టకరం. సీసీ పుటేజీ, సిబ్బంది చెప్పిన వివరాలను బట్టి మొత్తం ఐదుగురు దుండుగులు చోరీ చేయడానికి జ్యువెలరీ షాపులోకి వచ్చి కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తొలుత ఒక వ్యక్తి వచ్చి 20 గ్రాముల చైన్ కావాలి చూపాలన్నారు. కాసేపటికే మరో ఇద్దరు వచ్చి గోల్డ్ అభరణాలు కొంటాం... చూపాలన్నారు. బంగారు ఆభరణాలు చూపిస్తున్న సమయంలో మరో ఇద్దరు వచ్చారు. దుండుగులు తెలుగు, హిందీ భాషలు మాట్లాడుకున్నారు. ఐదుగురు కలిసి తుపాకులు చూపించి బెదిరించి అభరాణలను చోరీ చేసేందుకు యత్నించారు. అడ్డుకున్న షాపు సేల్స్ మేనేజర్, ఇతర సిబ్బందిపై కాల్పులు జరిపారు. సిబ్బంది చాలా ధైర్యంగా తెగించి అడ్డుకున్నారు. ఆ క్రమంలోనే వారికి గాయలయ్యాయి. ఇప్పటి వరకైతే ప్రాణాపాయం ఏమీ లేదని డాక్టర్లు చెబుతున్నారు. అయినప్పటికీ బాధితులకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తున్నాం. ఈ ఘటన జరిగే సమాయానికంటే 10 నిమిషాలకు ముందే





షాపు సమీపంలోనే అభివృద్ధి పనులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్నా. ఘటన జరిగిన వెంటనే నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమై కరీంనగర్ ను చుట్టుముట్టారు. దుండుగులను పట్టుకుంటారనే నమ్మకం ఉంది. ఏదేమైనా అధికారులు సీసీ పుటేజీ పరిశీలిస్తున్నారు. కమాండ్ కంట్రోల్ రూంలోని సీసీ పుటేజీ పరిశీలిస్తున్నారు. క్లూస్ టీం వచ్చింది. బాధితుల స్టేట్ మెంట్ తీసుకుంటున్నారు. దొంగ తనం చేయడానికే షాపులోకి చొరబడ్డట్లు తెలుస్తోంది. సిబ్బంది అడ్డుకోవడంతో ఒక బ్యాగును ఇక్కడే జార విడిచారు. ఎంత గోల్డ్, ఇతర అభరణాలు ఎత్తుకెళ్లారనేది పోలీసుల విచారణలో తేలుతుంది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ కాలనీ లో ‘టీబీ ముక్త్ భారత్ అభియాన్‘ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 3**

జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత గారి ఆదేశాల మేరకు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటైంది. సర్పంచ్ రచన గారి సహకారంతో మండలంలోని హైరిస్క్ గ్రామాల్లోని ప్రజల కోసం మొబైల్ ఎక్స్‌రే వాహనం ద్వారా పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా దీర్ఘకాలిక దగ్గు, జ్వరం వంటి లక్షణాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఎక్స్‌రే తీసి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత గారు, జేత్య ఎక్స్‌రే టెక్నీషియన్ బాలు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## అశ్వాపురం మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి

**(నేషనలిస్ట్ వాయిస్) మే 03, పినపాక ప్రతినిధి.**

ఐపీఎల్ సీజన్ సందర్భంగా యువత, ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, బుక్కీల వలలో పడి డబ్బు, ఆస్తులు పోగొట్టుకుంటున్నారు.గుర్తుంచుకోండి బెట్టింగ్ నేరం, తెలంగాణ గేమింగ్ చట్టం ప్రకారం 3 నెలల నుండి 1 సంవత్సరం జైలు శిక్ష.మీరు సంపాదించినది పోతుంది కుటుంబం రోడ్డున పడుతుంది.బుక్కీలు లాభపడతారు మీరు నష్టపోతారు. అప్పులపాలై ఆత్మహత్యలు,ఇదే బెట్టింగ్ చివరి ఫలితం.క్రికెట్‌ను చూసి ఆనందించండి డబ్బు కోసం బెట్టింగ్ ఆడకండి.బ్యాట్ చేతిలో ఉంటే అవుతారు హీరో బెట్టింగ్ యాప్ మీ ఫోన్లో ఉంటే అవుతారు జీరోబెట్టింగ్ మిమ్మల్ని గెలిపించదు మీ జీవితాన్ని ఓడిస్తుంది.బెట్టింగ్ సమాచారం ఉంటే వెంటనే తెలియజేయండి. మీ పేరు గోప్యంగా ఉంచబడుతుంది.

SHO ` Aswapuram PS Þ 87126 82093 ı 100

## కర్నాటి కృష్ణ ను ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**

ఖమ్మం కార్పొరేషన్ 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ పదవీకాలం ఈ నెల 7వ తేదీతో ముగియనున్న సందర్భంగా, మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతు కర్నాటి క్రిష్ణ కార్పొరేటర్ గా డివిజన్ లో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు , బీ ఆర్ ఎస్ పార్టీ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గా నగర అభివృద్ధి కార్యక్రమాలలో ఘనసీయ మైన పాత్ర వహించి నగర అభివృద్ధి కోసం క్రిష్ణ చేసిన సేవలను కొనియాడుతూ, ఇప్పటి వరకు కర్నాటి ఒకే డివిజన్ లో 2 సార్లు కౌన్సిలర్ గా, 2 సార్లు కార్పొరేటర్ గా మొత్తంగా 20 సంవత్సరాలుగా ఫ్లోర్ లీడర్ గా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో కొనసాగి కాన్సిల్ లో ప్రజా సమస్య లను అధికారుల దృష్టికి తీసుకొచ్చి నగర అభివృద్ధి లో కీలక పాత్ర వహించడం లో ఘనసీయమైన పాత్ర వహించడం ‘ ప్రజల పట్ల ఆయన చూపిన అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు..



## అడవి శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన మణుగూరు లో అటవీ కనుమరుగు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 03, పినపాక ప్రతినిధి.**

గడిచినా కొంత కాలంగా మణుగూరు లో అటవీ భూమి అక్రమణ క్రమంగా పెరుగుతుంది, సహజసిద్ధముగా పెరిగిన వృక్షాలతో పాటు ప్రభుత్వం 33% గ్రీనరీ పెంచాలన్న ఉద్దేశంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నాటిన వందల ఎకరాలలో మొక్కలు కూడా చాలా మట్టికి కనిపించకుండా వాటి స్థలం లో పోడు సాగుదారులు దర్జాగా పంటలు సాగుచేసుకుంటున్నారు. ఇది ఇలానే కొనసాగితే మణుగూరు లో జీవవైవిధ్యమ్ చాలా వరకు దెబ్బతింటుంది ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు ఇట్టి విషయము పైన దృష్టి పెట్టి మణుగూరు లో ఉన్న అటవీని కాపాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ప్రస్తుతం మణుగూరు లో పరిస్థితి చూస్తుంటే చెట్లు నాటడం కంటే ఉన్న చెట్లను కాపాడటమే పది రెట్లు ముఖ్యం.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 03, పినపాక ప్రతినిధి.**

జగ్గారం గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అశ్వాపురం మండలం జగ్గారం గ్రామానికి చెందిన లబ్ధిదారులు భీమనపల్లి కళావతి, నున్న సుమలత, గుండ్రెడ్డి మంజుల గారి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొత్త ఇళ్లను సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీహెచ్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**

అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించే నైపుణ్యాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. గాయాల చికిత్స, రక్తస్రావ నియంత్రణ, శ్వాస సమస్యల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలను వివరించారు.రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు, అమినేష్ రెడ్డి ముదిరెడ్డి, విష్ణు ప్రియ, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరావు పాల్గొన్నారు. సీపీఆర్ విధానంపై డాక్టర్ బీ విష్ణు ప్రియ ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.






## నేలకొండపల్లి వర్తక సంఘం బిఅమాలీ యూనియన్ ఒప్పందం 2028వరకు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**

స్థానిక నేలకొండపల్లి సిపిఐ ఆఫీసు నందు ఏఐటియుసి అధ్యక్షులు కర్నాటి భాను ప్రసాద్ వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు సమక్షంలో పట్టణ వర్ధక సంఘం మరియు అమాలి యూనియన్ల మధ్య ఎగుమతులు దిగుమతులపై ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి చర్చించి ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం నిర్ణయించడం జరుగుతుంది ఈరోజు కుదిరినటువంటి ఏకాభిప్రాయం 2028 ఫిబ్రవరి నెల వరకు వర్తిస్తుందని ఇరు వర్గాలకు ఏ ఐ టి యు సి మరియు వర్తక సంఘం అధ్యక్షులు తెలియజేశారు ఎలాంటి వాయిదాలు లేకుండా ప్రశాంతంగా చర్చలు జరిపినందుకు వర్తక సంఘ సభ్యులు అమాలి యూనియన్ సభ్యులు భాను ప్రసాద్ మరియు రేగూరి హనుమంత రావులకు ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమానికి వర్తక సంఘ మాజీ అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రమణ్యం సంఘ సభ్యులు దోసపాటి వెంకటేశ్వర రావు, నాగేశ్వరరావు, రాము, రమేషు, జానారెడ్డి మరియు అమాలి సంగమేస్త్రులు మామిడి ఉపేందర్, చిలకల ఉపేందర్, కైలాసపు అంజయ్య, చెక్కల శ్రీనివాస్, చెరుకు వీరబాబు, నిమ్మనగంట లక్ష్మయ్య మరియు సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు



## అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ మహా ధర్నా

### రైతు సమస్యలపై గళమెత్తనున్న మండల బి ఆర్ ఎస్

**(నేషనలిస్ట్ వాయిస్) మే 03, పినపాక ప్రతినిధి.**



రాష్ట్ర ప్రభుత్వం రైతులపై వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి,రైతుల ధాన్యం కొనుగోళ్లపై అవలంభిస్తున్న విధానానికి వ్యతిరేకంగా నేడు అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి దాదాపు నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై జాప్యం చేస్తుందని, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని ఆయన అన్నారు.నిర్ణీత తేమ శాతానికి వచ్చిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయక ఖీూలు ప్రామాణికాల పేరిట కొర్రీలు పెడుతూ రైతులను నష్టపరిచేలా ఈ ప్రభుత్వ తీరు ఉందని, రైతులు ధాన్యం కొనుగోలు లేక అరిగోసలు పడుతున్నా, ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని వారన్నారు. నిద్రావస్థలో ఉన్న ఈ ప్రభుత్వాన్ని నిద్రలేపటానికి రేపు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా జరిగే ఈ కార్యక్రమంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# నూతన వివాహ జంటలను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**


ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామ సర్పంచ్ మేకల సత్యనారాయణ యాదవ్- నాగమణి దంపతుల కుమారుడు మనోజ్ యాదవ్ -రమ్యశ్రీ( వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపన పెల్లి గ్రామానికి చెందిన వర్రె సాయిలు- సుజాత దంపతుల కూతురు ) ల వివాహం మంగళ గూడెం లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఘనంగా జరిగింది. మరియు ఖమ్మం కార్పొరేషన్ 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన మాజీ నీటిపారుదలసంఘం అధ్యక్షులు యర్రబోయిన శ్రీను -రేణుక దంపతులకుమారుడు యశ్వంత్ - విశ్వంతి( ఖమ్మం నగరం 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన మరి మేకల ఉపేందర్ రావ్, గోపమ్మ దంపతుల కూతురు ) ల వివాహం కొత్తగూడెంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరుల జంటలకు అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల సాయి కృష్ణ శృతి మొరిమేకల కోటయ్య,సత్తి వెంకన్న,పొదిలి భూపతి, బంధుమిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# హనుమంతుడికి అభిషేకం

**దండేపల్లి మే-03(నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపల్లి మండలం లోని తాలపేట గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎంపిటిసి దంపతులు కంది హేమలత సతీష్ కుమార్ ఆదివారం నాడు నూతి బ్రహ్మచారి రోహితుల ఆధ్వర్యంలోహనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి అష్టోత్తర అభిషేకాలతో తమలపాకు దండలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హనుమాన్ దీక్ష పౌరులు పాల్గొన్నారు



# సీనియర్ జర్నలిస్ట్ సలీంను పరామర్శించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 3 మే( నేషనలిస్ట్ వాయిస్ )**

గుండె శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ సలీంను ఆదివారం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరామర్శించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాంబ్లే అనిల్ కుమార్,ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగతో కలిసి ఆసిఫాబాద్ పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లిన సుగుణక్క, సలీం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.సలీం త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలొ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ లు తారీక్, భీమ్ రావ్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్, మాజి ఎంపీటీసీ సిడాం తిరుపతి, నాయకులు సుజాయిత్ ఖాన్,గోగార్ల బాలాజి, షేక్ మహమ్మద్,సఫాన్ తదితరులు పాల్గొన్నారు.





# హిందూ ఏక్తా యాత్రతో చరిత్ర సృష్టిద్దాం

- హిందువుల సంఘటనా శక్తిని చాటి చెబుదాం
- స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- వినూత్న రీతిలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి యాత్రకు ఆహ్వానించండి
- మండలాల వారీగా వేలాది మందిని యాత్రకు తీసుకురండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు
- కరీంనగర్ లో కార్పొరేటర్లు, కంటెస్టెడ్ అభ్యర్థులు, పార్టీ జిల్లా నేతలతో బండి సంజయ్ సమావేశం
- ఏక్తా యాత్ర ఏర్పాట్లు, జన సమీకరణపై చర్చ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ లో ఈనెల 12న నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర"ను కనీవినీ ఎరగని రీతిలో దిగ్విజయవంతం చేసి మరోసారి చరిత్ర సృష్టిద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ హిందూ ఏక్తా యాత్రకు చిన్నా, పెద్దా, ముసలి ముతకా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తరలివచ్చి హిందూ సంఘటిత శక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. యాత్రకు తరలివచ్చేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, వారికి తగిన రవాణా ఏర్పాట్లు చేసి యాత్రకు తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఏక్తా యాత్రపై మీడియా, సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. పార్టీ నాయకులంతా తమ తమ వార్డులు, గ్రామ, మండలాల్లో ఇంటింటికీ వెళ్లి వినూత్న రీతిలో బొట్టు పెట్టి ఏక్తా యాత్రకు రావాలని ప్రజలను ఆహ్వానించాలని సూచించారు. ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ అభ్యర్థులు తమ తమ డివిజన్లలో భారీ ఎత్తున ప్రజలను ఏక్తా యాత్రలో పాల్గొనేలా భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 12న కరీంనగర్ లో నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర" ఏర్పాట్లు, జన సమీకరణపై ఈరోజు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గాయత్రీనగర్ బ్యాంకెట్ హాలులో ఉదయం జిల్లా నాయకులతో, సాయంత్రం జ్యోతినగర్ లోని శ్రీ మహాశక్తి బాంక్వెట్ హాలులో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, డి.శంకర్, కోమాల ఆంజనేయులు, గుగ్గిళ్ల రమేశ్, నల్లాల ఒదేలు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే... ఈనెల 12న కరీంనగర్ లో నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర"ను దిగ్విజయవంతం చేద్దాం. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే హిందువుల యాత్ర ఇది. చిన్నా, పెద్దా, ముసలి, ముతకా, మహిళా, యువత అనే తేడా లేకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ప్రజలందరినీ ఏక్తా యాత్రలో భాగస్వాములను చేద్దాం. తద్వారా హిందువుల సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెబుదాం. కరీంనగర్ లోని వైశ్యా భవన్ నుండి ఈరోజు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే యాత్రకు ఈసారి కనీవినీ ఎరగని రీతిలో జనాన్ని భాగస్వాములను చేసి ఏక్తా యాత్రను సక్సెస్ చేద్దాం. అందరం కష్టపడి పనిచేద్దాం. హిందూ సమ్మేళనాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైన నేపథ్యంలో ఆ స్పూర్తితో ఏక్తా యాత్రను విజయవంతం చేద్దాం. మండలాల నుండి అధిక సంఖ్యలో తరలిస్తే వారంతా హిందుత్వం కోసం పనిచేసే యువకులుగా మారే అవకాశమిద్దాం. పండుగ వాతావరణంలో యాత్రకు తరలి రావాలని వినూత్న రీతిలో ప్రజలను ఆహ్వానించాలి. మే 12న, సాయంత్రం 4 గంటలకు, వైశ్యా భవన్ నుండి హిందూ ఏక్తా యాత్ర ప్రారంభం అనే అంశాన్ని ప్రతి ఒక్కరి మైండ్ లో ఫిక్స్ అయ్యేలా ప్రచారం చేయండి. ప్రతి వార్డులో, డివిజన్ లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలి. వాల్ రైటింగ్ రాయించండి. రేపటి నుండే మండలాలు, గ్రామాల, పోలింగ్ బూత్ ల వారీగా మీటింగ్ నిర్వహించాలి. మీడియా, సోషల్ మీడియా వేదికలుగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించండి.



# మీడియా శక్తికి ఖమ్మంలో కొత్త చిరునామా

## ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ కార్యాలయం ఘన ప్రారంభం - వి ఆర్ కే వెంకట్రాజు కేశిరాజు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**

ఖమ్మం జిల్లా కేంద్రంలో మీడియా రంగానికి కొత్త దిశను చూపిస్తూ ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం మీడియా వర్గాలకు సమర్థ వేదికగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పువ్వాళ్ళ నాగేంద్రకుమార్, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ కలిసి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత సమాజంలో సత్యాన్ని బలంగా వినిపించే శక్తిగా మారాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్టు టి సంతోష్ చక్రవర్తి హాజరై మీడియా బాధ్యతలు సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల ముఖ్య కర్తవ్యమని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకత్వ బృందంఉపాధ్యక్షుడు నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఫస్సిద్దిన్, కార్యదర్శి వి ఆర్ కే వెంకట్రాజు కేశిరాజు, జాయింట్ కార్యదర్శి సాల్మన్ శ్రీనివాస్ రావు, నిర్వాహక కార్యదర్శి పీ వెంకటేశ్వర్లు, కోశాధికారి ప్రణీత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రావెళ్ల రవికుమార్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. అలాగే నేలకొండపల్లి జిల్లా కార్యదర్శి వీరభద్రం, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సామల ప్రవీణ్, వెంకటేశ్వర్లు, అపర్ణ, ఉదయ్ రాఘవేంద్ర తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.జర్నలిస్టులు ఐక్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఈ ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని నాయకత్వం పేర్కొంది. మే 4 నుండి కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు.ఈ ప్రారంభోత్సవం ఖమ్మం జిల్లాలో మీడియా రంగానికి కొత్త ఊపిరి నింపుతూ, జర్నలిస్టుల ఐక్యతకు బలమైన పునాది వేసిందని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. సంకల్ప సిద్ధి మీడియా, ఖమ్మం





# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై వైరల్ వీడియో.. అసలు నిజం ఏంటి?

**పెద్దపల్లి జిల్లా: మే 3 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

రాష్ట్రంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేటాయింపులపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో తీవ్ర చర్చకు దారి తీసింది. వీడియోలో ఒక కుటుంబానికి సంబంధించిన వివరాలు చూపిస్తూ అర్హతలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైరల్ అవుతున్న సమాచారంలో చిన్న కొడుకు విదేశం లండన్‌లో ఉద్యోగం చేస్తుండగా, పెద్ద కొడుకు రాజకీయంగా చురుకుగా ఉండటం, కూతురు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండటం వంటి వివరాలు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ కుటుంబానికి చెందిన తల్లికి ఇందిరమ్మ ఇల్లు ఎలా మంజూరయ్యిందన్న ప్రశ్నలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి.



ఈ ఘటన ఖమ్మం జిల్లా పరిధిలో జరిగినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, అధికారికంగా పూర్తి వివరాలు ఇంకా వెల్లడికాలేదు. వైరల్ వీడియోలో చెప్పిన విషయాలు నిజమా కాదా అన్నదానిపై స్పష్టత అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. పేదలకు ఇళ్లు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో అర్హతల పరిశీలన కచ్చితంగా జరగాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవేళ అనర్హులకు లబ్ధి చేకూరితే, నిజమైన అర్హులు నష్టపోయే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని, పథకం పారదర్శకతను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కోతుల బెడదతో ప్రజలకు ఇబ్బందులు!

- కొండేంగా వేషంతో కోతుల తరిమివేత
- 12వ వార్డులో ప్రత్యేక చర్యలు

**సుల్తానాబాద్ మే-03 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పన్నెండవ వార్డులో రాజీవ్ రహదారి, స్వప్న కాలనీ, టౌన్‌షిప్, సాయిబాబా టెంపుల్, జవహర్ నగర్ ప్రాంతాలు గత కొన్ని రోజులుగా కోతుల బెడద అధికంగా ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు పన్నెండవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్, మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.కోతులను తరిమికొట్టేందుకు ఒక యువకుడికి కొండేంగా వేషధారణ చేయించి ఆయా ప్రాంతాల్లో కోతులను తరిమివేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అమిరిశెట్టి రాజలింగం, మాటేటి సంజీవ్, వినయ్, ఎండి నయీమ్, టింకు, దొడ్ల సందీప్, పుప్పాల సురేష్, నోముల రాకేష్, లక్ష్మణ్, కుమార్, స్వామి, చైతన్య, సమీర్, కొలిపాక రాజకుమార్, జూపక స్వామి, సాయి, రాహుల్ అలాగే శ్రీనివాస్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు సహా సుమారు ముప్పై మందికి పైగా పాల్గొన్నారు..



# అంగరంగ వైభవంగా శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ శంకుస్థాపన





**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి మే 3**

శ్రీ పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా సౌజన్యశీతో అంగరంగ వైభవంగా శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ శంఖు స్థాపన.బోడుప్పల్ వాసవి నగర్ చౌరస్తాలో స్థల దాత శ్రీ శోభా రాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ శశీఖు స్థాపన అత్యంత ఘనంగా నిర్వహించారు.పుర ప్రముఖులు. వైశ్య సంఘము వాసవి క్లబ్ పెద్దలు రా చెరువు చుట్టూ ఉన్న కాలనీల ప్రజలు. మహిళలు. అత్యధికముగా పాల్గొని ఈ కార్యక్రమం దిగ్విజయం చేసినారు.ఈ సందర్భంగా. శోభా రాణి వెంకటేష్ గుప్తా సంతోషం వ్యక్తం చేస్తూ ఆలయ నిర్మాణం లో కూడా ఇదే విదంగా ప్రతీ ఒక్కరు దైవ సంకల్పం గా భావించి ఇతోదికంగా. సామూహికంగా ముందుకు సాగాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా వైశ్య పెద్దలను వాసవి క్లబ్ మెంబెర్స్ ని పూజ కార్యక్రమం నిర్వహించిన పూజారులను శోభా రాణి వెంకటేష్ గుప్తా దంపతులు మరియు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇంతటి ఉదారత సామాజిక సహృదయులు అయిన శోభా రాణి దంపతులను సామాజిక కార్యకర్త రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డా. లక్ష్మి వీర మల్లు ఆధ్వర్యంలో అన్ని కాలానిల కుటుంబ సభ్యులు చెంద్ర శేఖర్.సంతోష్. మోహన్.క్రాంతి. గణేష్ రవీందర్ రెడ్డి. వేణు గోపాల్ రెడ్డి. నాగరాజు. రాజ శేఖర్.అంజన్న. నాగభూషణం. స్వామి. మొదలైన అనేక మంది అత్యంత ఘనంగా సన్మా నించుకొని.అది దంపతులు చిరకాలం అయిరారోగ్యంతో అష్టైశ్వర్యం తో ఉంటూ మాకు మార్గ దర్శకులుగా ఉండాలని ఆకాంక్షించారు.

# కొత్తూరుపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 3 మే (నేషనలిస్ట్ వాయిస్ )**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ఆదేశాల మేరకు,జిల్లా సహాయ సహకార అధికారి సహకారంతో జన్నారం మండలంలోని కొత్తూరుపల్లెలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవునిగూడ సర్పంచి రామటెంకి రాజేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎలాంటి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులంతా కలిసి సదాశివ రైతు మ్యాక్స్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుని మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం ఎమ్మెల్యే సహకారాలతో నూతనంగా నిర్వాహకులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారన్నారు.దీంతో ఈ ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఇదే కొనుగోలు కేంద్రం ద్వారా కొనడం జరుగుతుందని ఆయన తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ గుర్రం మోహన్ రెడ్డి, దేవునిగూడ ఉపసర్పంచి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంబడి చంద్రమౌళి, గ్రామ వార్డు మెంబర్ ఎంబడి పోశన్న, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.




# వివాదాస్పదంగా మారిన సీసీ రోడ్డు పనులు

### గ్రామ పంచాయతీ సిబ్బందితో సీసీ రోడ్డు పనులు చేయించడం సరైనది కాదు

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేశ్ యాదవ్

**నెక్కొండ 03 మే నేషనలిస్ట్ వాయిస్**

నెక్కొండ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్ కాంట్రాక్టు పనులు వివాదానికి దారితీశాయి. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనుల్లో గ్రామ పంచాయతీ సిబ్బందిని కాంట్రాక్టు పనులకు వినియోగించుకోవడం సరైంది కాదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సాధారణంగా గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి ప్రభుత్వ పనులకు మాత్రమే పరిమితం కావాల్సి ఉండగా, వారిని కాంట్రాక్టర్ల పనుల్లో వినియోగించడం అనైతికమని అన్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, బాధ్యతల దుర్వినియోగంగా పరిగణించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక స్థానికులు, కొందరు ప్రజాప్రతినిధులు కూడా ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బందిని కాంట్రాక్టు పనులకు మళ్లించడం వల్ల గ్రామంలోని ఇతర ముఖ్య సేవలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కొమ్ము రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కాంట్రాక్టు పనులు మరియు పంచాయతీ సిబ్బంది వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని కోరారు.



# ఉప సర్పంచుల సమ్మేళనం

**పెద్దపల్లి జిల్లా: మే 3 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉప సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లావుడ్య రాములు నాయక్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు తలారీ స్వప్న సాగర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన ఉప సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘ ఐక్యతను చాటారు.జిల్లా ఉపాధ్యక్షుడిగా మేడి అశోక్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర కమిటీ నాయకులు రాములు నాయక్, బొట్ల కార్తీక్, కొప్పుల మహేష్, జిల్లా కమిటీ ఇంచార్జి స్వప్న నరేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్‌లకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని, గ్రామీణ అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా పని చేస్తానని పేర్కొన్నారు.అలాగే సమ్మేళనంలో పాల్గొన్న పలువురు ఉప సర్పంచ్‌లు మాట్లాడి, సంఘం బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా ఉప సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు గోలి సుధాకర్, హరీష్, జంగా అనిల్, ధర్మల రవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో ముగిసింది.



# నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

### - దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్ )**

ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులు బుర్సా వెంకటేష్-దీపిక దంపతులను కాంగ్రెస్ పార్టీ నేతలు ఆదివారం ఆశీర్వదించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాంబ్లే అనిల్ కుమార్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగా కలిసి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నేతలు దంపతులకు బహుమతులు అందజేసి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆనందంతో నిండాలని ఆకాంక్షించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా సమాజ సేవలో చురుకుగా ఉన్న బుర్సా వెంకటేష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, దంపతులు కలిసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ తారీక్, భీమ్ రావ్,జిల్లా కోశాధికారి గజ్జెల సురేష్ , కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వార్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నాహిర్ అలీ, ౹౹ు సెల్ నాయకులు బుర్స రంగయ్య,మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి,పార్టీ నాయకులు నాగేందర్ సింగ్, సుజాయిత్ ఖాన్,గోగార్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





# కరీంనగర్ లో దొంగల బీభత్సం...

### కొన్ని నిమిషాల ముందు తాను అదే ప్రాంతంలో ఉన్నానన్న బండి సంజయ్

- కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో కాల్పుల ఘటన
- దోపిడీ యత్నాన్ని అడ్డుకోవడంతో సిబ్బందిపై దుండగుల దాడి
- ఈ ఘటనలో సేల్స్ మేనేజర్ సహా పలువురు ఉద్యోగులకు గాయాలు
- ఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి
- నిందితుల కోసం పోలీసుల గాలింపు, సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన


కరీంనగర్‌లోని పీఎంజే జువెలర్స్‌లో జరిగిన కాల్పుల ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన కొన్ని నిమిషాల ముందే తాను అదే ప్రాంతంలో ఉన్నానని, తన కార్యాలయానికి సమీపంలోనే ఈ ఘటన జరగడం బాధాకరమని ఆయన అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని కరీంనగర్ ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, ఐదుగురు సాయుధ దుండగులు కస్టమర్ల రూపంలో జువెలరీ షాపులోకి ప్రవేశించారు. బంగారు ఆభరణాలు చూపించమని కోరారు. సిబ్బంది నగలు బయటికి తీయగానే, తుపాకులతో బెదిరించి దోపిడీకి యత్నించారు. సిబ్బంది ప్రతిఘటించడంతో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో సేల్స్ మేనేజర్‌తో పాటు ఇతర ఉద్యోగులు గాయపడ్డారు.గాయపడిన సిబ్బందిని, పోలీసు అధికారులను కలిసి వివరాలు తెలుసుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు. క్షతగాత్రులకు ప్రాణాపాయం లేదని, మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్



పోలీసులు తక్షణమే స్పందించారని, పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో నిందితుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారని వివరించారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, నిందితులను పోలీసులు త్వరలోనే పట్టుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మూగజీవాల నేస్తం దేవయ్య మృతి

**వెల్గటూర్ మే03 (నేషనలిస్ట్ వాయిస్)**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రనికి చెందిన ఆకుల దేవయ్య శనివారం ఆస్పత్రిలో గుండెపోటు తో మరణించారు. అత్యవసర సమయాల్లో మూగజీవాలకు వైద్య సేవలు అందించి జీవం పోసిన దేవుడు ఆకుల దేవయ్య, పశువులు పాలు ఇవ్వకపోతే ఆయనకు ఫోన్ చేయగానే వెంటనే స్పందించి పశువులకు వైద్యం చేసిన సేవలు ఎంతో ఆదర్శం.. రైతుకు వెంటనే స్పందించి సేవ చేసిన యోగుడు దేవయ్య, ధర్మపురిలో పశు వైద్య ఉద్యోగిన విరమణ పొంది కూడా చేసిన తన సేవలకు మాత్రం విశ్రాంతి ఇవ్వలేదు చరావవాణి పిలుపుతోనే వెంటనే రైతుల పశు వులకు అత్యవసర సేవలను ప్రాణ సాయం కాపాడేవాడు. దేవయ్య మృతి పై పలువురు ప్రతినిధులు, రైతులు, పశు వైద్యాధికారులు సంతాపం ప్రకటించారు.

# రైతు సంగ్రామ సదస్సు చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

**నెక్కొండ 03 మే నేషనలిస్ట్ వాయిస్**

రైతు సంగ్రామ సదస్సు చలో వరంగల్ పోస్టర్ ను వరంగల్ జిల్లా నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. మే 6 న హన్మకొండలోని హంటర్ రోడ్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ లో పాల్గొన్న నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరన్న, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మండల నాయకులు కారింగుల సురేష్ గౌడ్, అనుముల ధర్మ రెడ్డి, దేవానబోయిన విరభద్రం, ఈదునూరి వెంకన్న, పొడిశెట్టి సత్యం, సర్పంచ్ పున్నం రంగారెడ్డి, మాజీ సర్పంచ్ లు శీలం వెంకన్న, బాధవత్ స్వరూప రవి, నాయకులు విరస్వామి, మాతంగి రాజు, కోటి రెడ్డి, ఈదునూరి దిలీప్, నవీన్, ఆకులపల్లి నరేష్, ఒగ్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కోయగూడెం గాలి దుమరానికి నెలకొరిగిన చెట్లు,కరెంట్ స్తంబాలు

## - సహాయక చర్యలు చేపట్టిన సర్పంచ్ లింగా నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 3.**

బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీలో తీవ్రమైన గాలి దుమరంతో గ్రామంలో అనేక చెట్లు,కరెంట్ స్తంబాలు నెలకొరిగాయి. సహాయక చర్యల్లో పాల్గొన్న సర్పంచ్ లింగా నాయక్ పడిపోయిన చెట్లను పంచాయతీ సిబ్బంది,ప్రజల సహకారంలో ప్రజా జీవితానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సహాయక చర్యలు చేపట్టారు.పాలకవర్గం తీసుకుంటున్న చర్యలపై గ్రామస్తులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతేనే ఇంటి నుంచి బయటకు రావాలని సర్పంచ్ తెలిపారు.గ్రామంలో నెలకొరిగిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవడం లాంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు.ఈ సహాయక చర్యల్లో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.







# వెంకట్రాంపురం జిపిలో మంచినీటి సమస్యను పట్టించుకోని పాలకవర్గం - నందగిరి వెంకటేశ్వర్లు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 3**

బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో గత పది రోజులుగా మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నీటి సమస్యను పరిష్కరించాల్సిన గ్రామపంచాయతీ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీటి సరఫరాలో ఆదర్శవంతంగా నిలిచిన వెంకట్రాంపురం మంచినీటి పథకం నేడు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటూ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీనికి కారణం పంచాయితీ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యమే అన్నారు.గతంలో రక్షిత మంచినీటి స్కీములో భాగంగా వెంకట్రాంపురం గ్రామానికి మంజూరైన నిధులతో మంచినీటి బావి పైపులైన్ మోటార్స్ సమకూర్చుకొని ఎలాంటి నీటి కొరత లేకుండా సరఫరా చేయడం జరిగేది.మిషన్ భగీరథ నీరు రాకపోయినా నేడు సమృద్ధిగా నీరు ఉన్న బావిని, మోటార్ పైప్ లైన్స్ ను రిపేర్ చయించకుండా గత 20 రోజులుగా ప్రజల నీటి సమస్యలకు పాలకవర్గం కారణం అయ్యిందని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మోటార్,పైప్ లైన్స్ ను రిపేర్ చేయించి ఉన్ననీటి వనరులను ఉపయోగించే విధంగా తగిన చర్యలు తీసుకోని నీటి సమస్యను పరిష్కరించాలని నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.





# పాల్మాకులలో అంగరంగ వైభవంగా బొడ్రాయి పండుగ

## అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

## సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బొడ్రాయి పూజ





**శంషాబాద్. మే 3. నేషనలిస్ట్ వాయిస్.**

గ్రామ దేవత బొడ్రాయి పూజ పాలమాకుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హోమం తో మొదలైన పూజలు శని ఆదివారాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వేద పండితులతో హోమాలు నిర్వహించారు. పాలమాకుల దాని అనుబంధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం సాయంత్రం బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం వివిధ బస్సుల కు చెందిన మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. తలపై బోనాలను ఎత్తుకొని వాటిలో వేపకొమ్మలు ఉంచి కళ్ళు సాకతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. బొడ్రాయి పండుగ తో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది. ప్రతి ఇంట్లో బంధుమిత్రుల సందడి నెలకొన్నది. అనేకమంది భక్తులు అమ్మవారికి మేకపోతులు గొర్రె పొట్టేళ్లను కోడిపుంజులను నైవేద్యంగా సమర్పించారు. మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని వస్తుండగా డబ్బు చప్పుళ్ళకు అనుగుణంగా పోతరాజులు నృత్యాలు చేస్తూ అందరిని అల్లరించారు. పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్. ముచ్చింతల గ్రామ సర్పంచ్ సుభాష్. మాజీ ఎంపిటిసి చంద్రయ్య. చౌదర్ గూడా గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగమయ్య తదితరులను పాల్మాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. స్థానిక గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# ఎస్.బి.ఐ మేనేజర్ కూతురు నూతన వస్త్రాలంకరణ కు హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి3మే( నేషనలిస్ట్ వాయిస్ )**

ఉట్నూర్ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన కోవా హనుమంత్ రావ్ ఇచ్చోడ ఎస్ బీ ఐ మే నేజర్ కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి కూతురిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు , జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ విశ్వనాథ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తపాలాపూర్ లో పంట పొలాలను ధ్వంసం చేసిన అడవి పందులు

**జన్నారం 3 మే (నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోగల తపాలాపూర్ గ్రామ సమీపంలోని అదే గ్రామానికి చెందిన జెల్ల భీమయ్య అనే రైతుకు చెందిన వరి పంటను శనివారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. చేతికొచ్చిన పంట అడవి పందుల ధ్వసం చేశాయి.సుమారు రెండు ఎకరాల వారి పంట పొలాన్ని పంట పోయడానికి వీలు కాకుండా చిందర వందరగా ధ్వంసం చేశాయని రైతు భీమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలు అటవీ శాఖ అధికారులు స్పందించి అటవీశాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని.కోరారు.



# గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు - ఎస్సై ప్రశాంత్ బాబు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 3.**

గోవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై ప్రశాంత్ బాబు ఆదివారం తెలిపారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష ఆదేశాల మేరకు ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారి నామాలపాడులో వాహన తనిఖీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎవరైనా అక్రమంగా గోవులను అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కాజామైనుద్దీన్,పాపారావు,సుబ్రహ్మణ్యం,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్య తీర్చేందుకు నూతన బావికి శంకుస్థాపన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 3.**

కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపేట కుంట నందు గ్రామ ప్రజల త్రాగునీటి కొరతను తీర్చుటకు సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ నూతన బావిని తవ్వించడానికి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కొత్తపేట ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు,వార్డు మెంబర్లు చల్లా సురేష్,బొమ్మ కంటి రాంబాబు,భూక్య శ్రీను,ఈసం స్వరూప,గుగులోతు బుజ్జి, పెండ్యాల శివయ్య,వడ్లమూడి కోటేశ్వరరావు,కారు బూతుల రామ్మూర్తి,పెండ్యాల శ్రీనివాసరావు, బుర్ర దుర్గారావు,అవిరినేని వెంకటేశ్వరరావు,దేవినేని వెంకట రామారావు,పుల్లూరి బాలరాజు,బత్తిని సారవయ్య,పేరెల్లి నరసయ్య, శ్రీను, రంగు రాందాస్, దేశిని రాంబాబు, ఇంత నూరి భాస్కర్, కన్నె కంటి రామాచారి,మండవ జగన్మోహన్రావు, బానోత్ రాజు,చల్లా రాజు,ధారా రఘుపతి, వడ్డే ఉదయ్,గుడిగంటి శివాజీ, కొమెర దుర్గ,పుల్లూరి ప్రశాంత్, పెనుగొండ పుల్లయ్య,కెక్కెర్ల రాజయ్య, ముక్కామల శేషగిరిరావు,బంగారు రాజేశ్వరి,పసుపులేటి సతీష్,భూక్య కిషన్,సంగ్య,తలారి భాను తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## లేకపోతే ఎంపీడీవో కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన చేపడతాం:

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

**శంకరపట్నం, మే 3 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో పారిశుధ్యం, చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వహణ, వీధుల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అనేక కీలక బాధ్యతలను నిత్యం నిర్వర్తిస్తున్నప్పటికీ, వారికి కనీస గౌరవం, సమయానికి వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులను అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. కార్మికులు తమకు రావాల్సిన జీతాల గురించి అడిగితే అధికారులు, గ్రామస్థాయి కార్యదర్శులు సరైన సమాధానం ఇవ్వకుండా ఒకరిపై ఒకరు నెపం మోపుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని చోట్ల వేతనాల గురించి ప్రశ్నించిన కార్మికులను బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఇది పూర్తిగా అన్యాయమని అన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీల్లో నిధులు అందుబాటులో ఉంటే కార్మికులకు వేతనాలు చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, వాటి అమలులో స్థానిక అధికారులు, పాలకవర్గ ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం కార్మికులకు నెలకు కేవలం రూ.9,500 మాత్రమే వేతనంగా అందుతున్నప్పటికీ, ఆ అరకొర జీతం కూడా ప్రతి నెల చెల్లించకుండా రెండు, మూడు నెలలకు ఒకసారి ఇవ్వడం వల్ల కార్మిక కుటుంబాలు




తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులు, నిత్యావసరాల నిర్వహణలో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని, లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి కోయడ సమ్మయ్య, ఉపాధ్యక్షులు చల్లూరి ఎల్లయ్య, కార్మికులు బొజ్జ మదనక్క, లత, స్వరూప, రజిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

**నేషనలిస్ట్ వాయిస్  జిల్లా ప్రతినిధి నిర్మల్...**

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సహకారం తో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు పాటు పడతానని దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి అన్నారు. ఆదివారం దేగాం గ్రామం లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉందన్నారు.. ప్రతి పేదవాడి కి స్వంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ హయం లో పదేళ్ల లో ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. అర్హులందరికీ దశల వారిగా ఇల్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమం లో  పాటు వార్డు సభ్యులు .. పాతర్ల నరేశ్ ముదిరాజ్,  పోల్కం కవిత ముదిరాజ్ లక్కడి ఆనంద్ ముదిరాజ్ అయిశేడ్ల మోహన్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు..



# మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

### - బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 3.**



ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్స్ లో ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ జరగనుందని,ఈ భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు మండల నలుమూలల నుంచి కార్యకర్తలు, నాయకులు,ప్రజలు సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుండి వందలాది మంది మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి, భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు అని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం మార్పు కోరుకుంటోంది. ఒక కుటుంబ పాలన నుంచి,అవినీతి పాలన నుంచి తెలంగాణకు విముక్తి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అందులో భాగంగానే ఈ రోజు ఎక్కడ చూసినా బిజెపికి అనుకూలమైన పవనాలు వీస్తున్నాయాని అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్ లో యుద్ధం చేసి ఉగ్రవాదాన్ని దేశంలో తుద ముట్టించారు. మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుకున్నాయి. పేద ప్రజలందరూ మోదీ వైపు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం. కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి. 10న జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు..

# కరాటే బ్లాక్ బెల్ట్ అందుకున్న విద్యార్థిని ఎండి ఆస్మా

**జన్నారం3 మే (నేషనలిస్ట్ వాయిస్  )**

హైదరాబాదులో జరిగిన కరేటా పోటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జన్నారం యందు ప్రథమ సంవత్సరంలో సీఈ సీ గ్రూప్ నందు చదువు చున్న విద్యార్థి నీ ఎండి అస్మా శనివారం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్ అందు కున్నారు. బ్లాక్ బెల్ట్ అందు కున్న ఆస్మా ను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం .విజిత్  కుమార్, అధ్యాపక బృందం, బాబురావు, సాయికుమార్, రవీందర్ , నాగేశ్వర, మోహన్ , దేవేందర్ , శ్రీమతి శశికళ , శ్రీమతిస్వరూప, కరుణాకర్, కుమారస్వామి, శివరాం, అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# తై బజార్ నుండి చిరు వ్యాపారులకు విముక్తి!!

మిడదొడ్డి మాధవి రమేష్ వనపర్తి మున్సిపల్ చైర్మన్

వనపర్తి మున్సిపాలిటీలో  శనివారం రోజు మున్సిపల్ చైర్మన్ మీడి దొడ్డి మాధవి రమేష్  అధ్యక్షతన  జరిగిన మొట్ట మొదటి మున్సిపల్ సాధారణ సమావేశంలో తైబజార్ నుండి చిరు వ్యాపారులకు రైతులకు విముక్తి కల్పించిన మున్సిపల్ చైర్మన్ మీడిదొడ్డి మాధవి రమేష్

**నేషనలిస్ట్ వాయిస్  వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మీడి దొడ్డి మాధవి పలు సమస్యలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి దృష్టికితీసుకెళ్లడం జరిగింది   వనపర్తి మున్సిపల్ తైబజార్లో గత 10 సంవత్సరాలుగా జరుగుతున్న అవకతవకాల .. పైన  కౌన్సిలర్ సభ్యుల తీర్మానం మేరకు నెటి నుండి వనపర్తిలో తై బజార్ ఎవ్వరు కూడా వసూల్ చెయ్యొద్దని రైతులు స్వేచ్ఛగా అమ్ముకొని తై బజార్ కట్టాల్సిన అవసరం లేదని కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది ఇందుకు సహకరించిన కౌన్సిల్ సభ్యులందరికీ మరియు  ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు

# సీనియర్ జర్నలిస్ట్ సలీంను పరామర్శించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 3 మే( నేషనలిస్ట్ వాయిస్ )**

గుండె శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ సలీంను ఆదివారం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరామర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాంబ్లే అనిల్ కుమార్,ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగతో కలిసి ఆసిఫాబాద్ పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లిన సుగుణక్క, సలీం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సలీం త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ లు తారీక్, భీమ్ రావ్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్, మాజి ఎంపీటీసీ సిడాం తిరుపతి, నాయకులు సుజాయిత్ ఖాన్,గోగార్ల బాలాజి, షేక్ మహమ్మద్,సఫాన్ తదితరులు పాల్గొన్నారు.





# దేశవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ పరీక్ష

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పరీక్ష

హాజరైన 20 లక్షలకు పైగా విద్యార్థులు

25 పట్టణాల్లో 180 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన నిబంధనలు అమలు

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యూజీ 2026 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూ) ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన ఈ పరీక్ష, సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

ఈ ఏడాది దేశవ్యాప్తంగా 552 నగరాలు, 14 అంతర్జాతీయ కేంద్రాల్లో కలిపి సుమారు 20 లక్షల మందికి పైగా విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ కోసం ఎన్‌టీఏ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. విద్యార్థులను ఉదయం 11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. మధ్యాహ్నం 1:30 గంటలకు గేట్లు మూసివేసి, ఆ తర్వాత వచ్చిన వారిని లోపలికి అనుమతించలేదు. పరీక్ష కేంద్రాల వద్ద డ్రెస్ కోడ్‌తో పాటు, ఇతర నిబంధనలను కఠినంగా అమలు చేశారు. అడ్మిట్ కార్డు, ఫొటో, ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉన్నవారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. విద్యార్థులకు 1:45 గంటలకు ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లు అందజేసి, 2 గంటలకు పరీక్ష ప్రారంభించారు. పరీక్ష ముగియడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.



# నూతన వివాహ జంటలను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 3**

ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామ సర్పంచ్ మేకల సత్యనారాయణ యాదవ్- నాగమణి దంపతుల కుమారుడు మనోజ్ యాదవ్ -రమ్యశ్రీ( వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపన పెల్లి గ్రామానికి చెందిన వర్రె సాయిలు- సుజాత దంపతుల కూతురు ) ల వివాహం మంగళ గూడెం లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఘనంగా జరిగింది. మరియు ఖమ్మం కార్పొరేషన్ 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన మాజీ నీటిపారుదలసంఘం అధ్యక్షులు యర్రబోయిన శ్రీను -రేణుక దంపతులకుమారుడు యశ్వంత్ - విశ్వంతి( ఖమ్మం నగరం 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన మరి మేకల ఉపేందర్ రావ్, గోపమ్మ దంపతుల కూతురు ) ల వివాహం కొత్తగూడెంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని  నూతన వధూవరుల జంటలకు అక్షింతలు వేసి  కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల సాయి కృష్ణ శృతి  మొరిమేకల కోటయ్య,సత్తి వెంకన్న,పొదిలి భూపతి, బంధుమిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# క్వారీ తవ్వకాలకు అనుమతులు ఉన్నా అడ్డుకుంటున్నారు

## బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినా, బిఆర్ఎస్ నాయకులే అడ్డుకుంటున్నారు.

## యంత్రాలు ధ్వంసం, చంపేందుకు కుట్ర

## క్వారీ యజమాని నల్లమారి మొగిలి ఆవేదన

**జనగామ జిల్లా, మే 03,(నేషనలిస్ట్ వాయిస్ ):**

క్వారీకి అనుమతులు ఉన్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని క్వారీ యజమాని నల్లమారి మొగిలి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పాలకుర్తిలో నల్లమారి రమేష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్వారీ నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ప్రతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొగిలి, రమేష్ లు మాట్లాడుతూ జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామ రెవెన్యూ శివారులో గల 37 సర్వే నంబర్ లోగల 85 ఎకరాల భూమిలో రోహిత్ పాల్ మినరల్స్ క్వారీ తవ్వకాల కోసం 12 ఎకరాల భూమిని 2022 అక్టోబర్ 7న అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో పనులు ప్రారంభించామని తెలిపారు. 2022 అక్టోబర్ 19న క్వారీ పనులను అడ్డుకున్నారని వివరించారు. క్వారీ పనులను అడ్డుకోవడంతో పునరుద్ధరించేందుకు కోర్టును ఆశ్రయించడంతో 20 సంవత్సరాల వరకు అడ్డుకో రాదని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పనులను ప్రారంభించామని అన్నారు. క్వారీ పనులు ప్రారంభించడంతో ఈనెల 2 న దేవరపుల మండలానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి 50 మంది అనుచరులతో క్వారీపై దాడి చేసి క్వారీకి ఉపయోగించే యంత్రాలను ధ్వంసం చేశారని, క్వారీలో పనిచేసే వ్యక్తులను చంపేందుకు కుట్రలు చేశారని, అందుబాటులో ఉంటే తనను చంపడానికి సిద్ధపడ్డారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినప్పటికీ బిఆర్ఎస్ నాయకులే అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడికి ప్రభుత్వం క్వారీ పనులకు అనుమతులు ఇచ్చిందని అక్కసుతో అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ పనులకు ఉపయోగించే 240 సామర్థ్యం గల ఇటాచిని, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని వివరించారు. అన్ని రకాల అనుమతులు ఉన్నా క్వారీ పనులను అడ్డుకోవడంతో కోట్ల రూపాయలు నష్టపోయామని, అద్దెకు తీసుకువచ్చిన యంత్రాలకు అద్దే డబ్బులు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. క్వారీ పనులను అడ్డుకోకుండా సజావుగా సాగేందుకు సహకరించాలని సూచించారు. క్వారీ పనులు ప్రారంభించకుండా అడ్డుకుంటే న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.



# వారసంత ప్రదేశంలో డ్రైనేజి పనుల ప్రారంభం

**పెద్దపల్లి జిల్లా: మే 3 ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మండలంలోని మీర్జంపేట గ్రామంలో వారసంత జరిగే ప్రదేశంలో డ్రైనేజి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. గ్రామంలో నీటి నిల్వలు, దుర్వాసన సమస్యలు నివారించేందుకు ఈ డ్రైనేజి పనులు ఎంతో అవసరమని సర్పంచ్ పోశాల శైలజ సదానందం గౌడ్ తెలిపారు.ఆదివారం గ్రామ ప్రజల సహకారంతో డ్రైనేజి పనులను ప్రారంభించినట్లు పేర్కొంటూ, గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండ మల్లారెడ్డి, పుల్లూరి అన్విత-సాగర్, బొంగోని సరిత-శశి కుమార్, గోపు హేమలత-కొమురయ్యతో పాటు గ్రామస్తులు ఉయ్యాల కొంరెల్లి, పచ్చిక జెగన్ మోహన్ రెడ్డి, నరెడ్ల శంకర్, బొడ్డుపెల్లి మల్లేష్, మూల సారయ్య, పుల్లూరి రమేష్, గోపు సారయ్య, పచ్చిక శివారెడ్డి, పుల్లూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మోసానికి మారుపేరు కాంగ్రెస్, బిజెపి పార్టీలు

## - మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మే03)**



రాష్ట్ర, కేంద్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు భవిష్యత్తు లేదని ప్రజలు ఆ పార్టీలపై నమ్మకం కోల్పోయారని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజా పాలన పేరుతో కాలయాపన చేస్తుందని ఆరు గ్యారెంటీల సంగతి ఏమయిందని నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు, ప్రతి కుటుంబంలోని 18 సంవత్సరాలు నిండిన మహిళా ఆడబిడ్డలకు 2500 రూపాయలు, కల్యాణ లక్ష్మి స్కీములో తులం బంగారం అదనంగా ఇస్తామని చెప్పి అమలుపరచలేదన్నారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఉన్న రేషన్ కార్డులు తీసివేస్తున్నారని ఆయనన్నారు. మరోవైపు బిజెపి గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెంచిందని ఆయన బిజెపి పార్టీపై మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అయ్యాక ఆ పార్టీ అసలు రంగు బయటపడిందని ఎద్దేవా చేశాడు. గ్యాస్ పై ఒకేసారి ధర పెంచి సామాన్యుని నడ్డి విరిచిందని మోసానికి మారుపేరు బిజెపి పార్టీ అన్నారు. బిజెపి అడ్డగోలుగా గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతుందని ఆయన మండిపడ్డారు.

# హుజురాబాద్‌లో అత్యాధునిక మెగా కలర్ ల్యాబ్ ప్రారంభం

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్, మే 03 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

హుజురాబాద్ పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ నందు పాకాల రవీందర్ రెడ్డి – అరుంధతి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన మెగా కలర్ ల్యాబ్ అండ్ గిఫ్ట్స్ షోరూమ్‌ను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, ల్యాబ్‌లోని అత్యాధునిక ప్రింటింగ్ యంత్రాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి అత్యాధునిక సాంకేతికతతో కూడిన కలర్ ల్యాబ్ అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా టీ-షర్ట్ ప్రింటింగ్, కప్పులపై ఫోటో ఫ్రేమ్స్ ప్రింటింగ్ వైవిధ్యమైన గిఫ్ట్ ఐటమ్స్ అందించడం విశేషమని పేర్కొన్నారు. పాకాల రవీందర్ రెడ్డి వ్యాపార రంగంలో మరిన్ని విజయాలు సాధించి, నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. మెగా కలర్ ల్యాబ్‌లో వినియోగదారుల కోసం సరికొత్త వెరైటీలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ ఫోటో ఆల్బమ్స్, వెడ్డింగ్ గిఫ్ట్స్, కస్టమైజ్డ్ కప్పులు మరియు ఫోటో ఫ్రేమ్‌లు అత్యంత సరసమైన ధరలకే లభించనున్నాయి. ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న వారికి సాధారణ ప్రజలకు ఇది ఒక వన్ స్టాప్ సెంటర్‌గా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గందె శ్రీనివాస్, పూర్ణచందర్, పాకాల రవీందర్ రెడ్డి, అరుంధతి పాల్గొన్నారు. వీరితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికార ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, స్థానిక ఫోటోగ్రాఫర్లు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వివాహానికి హాజరైన బయ్యారం సర్పంచ్ ల ఫోరం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 3.**

బయ్యారం మండలం నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ సోలం బాలకృష్ణ అంజలి దంపతుల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బయ్యారం మండల సర్పంచ్ ఫోరం సభ్యులు.ఈ వివాహానికి అధ్యక్షుడు చింత ప్రసాద్,ఉపాధ్యక్షులు సర్పంచ్ శివాజీ,జనరల్ సెక్రెటరీ సర్పంచ్ వజ్జ భద్రయ్య,జిల్లా మెంబర్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ,నామలపాడు సర్పంచ్ వర్స దీపా ప్రకాష్ దొర,ఇస్లాపురం సర్పంచ్ సర్పంచ్ ఎట్టి సరోజినీ, కాచినపల్లి సర్పంచ్ యాలం రేవతి,కోటగడ్డ సర్పంచ్ కాయం వరలక్ష్మి,బాల్య తండ సర్పంచ్ దేవుజి, వెంకటాపురం సర్పంచ్ బొర్రా కృష్ణ,సనప సోమేశ్,పొడుగు సుగుణ,గణేష్,వట్టం రాంబాబు తదితరులు హాజరైనట్లు తెలిపారు..



# నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సల్లంగా ఉండాలి... పూలమ్మ

## బతుకమ్మ బండలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి భారీగా తరలి వచ్చిన భక్తులు

**కుత్బుల్లాపూర్,. మే 3,(నేషనలిస్ట్ వాయిస్) :**

గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ బతుకమ్మ బండలో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం అమ్మవారి ఒడిబియ్యాన్ని వండి స్థానిక భక్తులకు అన్నప్రసాధన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బస్తి అధ్యక్షురాలు పూలమ్మ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో బస్తివాసులు ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ ఫౌండర్ గొలుసుల యాదగిరి, అధ్యక్షురాలు పూలమ్మ, కమిటీ నాయకులు పరమేష్, పి.శివ, సంగయ్య, లక్ష్మణ్, ఇమ్రాన్, పి.శివ, మంజుల, చందన, అంజయ్య, బి.రాజు గౌడ్, నరసింహ, నీరారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్ గౌడ్, రవి చారి, రాజు రెడ్డి, రాజేష్, అంజి,సుదర్శన్, జ్ఞానేశ్వర్ గౌడ్,శివప్ప, వీరప్ప, వీరన్న యువకులు, భక్తులు, బస్తివాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.









# విశ్రాంత ఉపాధ్యాయులును సన్మానించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, మే3 నేషనలిస్ట్ వాయిస్**

ఇటీవల ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ పొందిన పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన స్వామినాథ్ ని వారి నివాసంలో మీఘా గారు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయులు సమాజానికి అమూల్యమైన సేవలు అందించిన మహానుభావులు. వారు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జ్ఞానం మాత్రమే కాకుండా నైతిక విలువలు, శీలం, క్రమశిక్షణలను కూడా బోధించారు. వారి మార్గదర్శకత్వం వల్లనే అనేక మంది విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించారు.అందుకే, విశ్రాంత ఉపాధ్యాయులను గౌరవించడం మన బాధ్యత అని ఏమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, కౌన్సిలర్ జములమ్మ, పెద్ద రాముడు, ఉపాధ్యాయులు చిన్న రాములు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.





# నేడు తొర్రూరు ఆర్ డి వో కార్యాలయం లో ప్రజావాణి

## జిల్లా మెజిస్ట్రేట్ అండ్ అడ్మినిస్ట్రేషన్ కలెక్టర్ స్నేహ శబరి

**తొర్రూర్ మే 3 (నేషనలిస్ట్ వాయిస్)**



జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నేడు ఉదయం 10.30 నుండి, మధ్యాహ్నం 1, గంట వరకు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించబడును ను కలెక్టర్ నేహా శబరిస్ తెలుపారు. మరియుమహబూబాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయం మహబూబాబాద్ పట్టణం,లో ఉదయం 10:30 గంటల నుండి.తొర్రూరు డివిజన్ ఆర్డీవో కార్యాలయం తొర్రూరు పట్టణం,లో ఉదయం 10:30 గంటల నుండి ప్రజావాణి కార్యక్రమంనిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు కావున సంబంధిత డివిజన్ మండలాల ప్రజలు జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ కేంద్రాలలో కూడా తమ దరఖాస్తులుసమర్పించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ప్రజలకు అందుబాటులో ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఆర్డిఓ కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఆర్డిఓ కార్యాలయాలలో కూడా అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజావాణి కార్యక్రమం దరఖాస్తులను పరిష్కరిస్తారని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఘోర అగ్నిప్రమాదం.. 9 మంది మృతి

పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈరోజు తెల్లవారుజామున భవనంలో మంటలు చెలరేగినట్లు సమాచారం అందింది. వెంటనే 14 ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. భవనంలోని రెండు, మూడు, నాలుగు అంతస్తుల్లో మంటలు వేగంగా వ్యాపించాయి. సుమారు రెండు గంటల పాటు శ్రమించి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో భవనం మొదటి అంతస్తులో ఒకరు, రెండో అంతస్తులో ఐదుగురు, మేడపై ఉన్న మెట్ల మార్గంలో ముగ్గురు మరణించినట్లు పోలీసులు గుర్తించారు. సహాయక బృందాలు సుమారు 10 నుంచి 15 మందిని సురక్షితంగా కాపాడగా, స్వల్ప గాయాలైన ఇద్దరిని గురు తేజ్ బహదూర్ ఆసుపత్రికి తరలించారు.ఎయిర్ కండీషనర్ (ఏసీ) యూనిట్‌లో పేలుడు సంభవించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలను నిర్ధారించేందుకు దర్యాప్తు చేస్తున్నామని షాహదరా డీసీపీ రాజేంద్ర ప్రసాద్ మీనా తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. దర్యాప్తు పూర్తయితేనే ప్రమాదానికి గల అసలు కారణాలు తెలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కవిత పార్టీపై కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు

### అమెరికా, ఇరాన్ యుద్ధంపై..

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని ఆపేందుకు తాను డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానని అన్నారు. ఈ యుద్ధం ఆగకపోతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న 850 కోట్ల మంది తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్‌తో పాటు ఎందరో దేశాధినేతలు తన సలహాలు, సూచనలు తీసుకుంటారని వ్యాఖ్యానించారు. తాను అప్పులు తీసుకువచ్చి తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేయగలనని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని వన్-టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని కేటీఆర్ హెచ్చరించారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి. లేదంటే 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం. ఇప్పటికే రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. దీనికి విద్యార్థుల ఆగ్రహం కూడా తోడైతే ముఖ్యమంత్రి, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుంది" అని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు

# భారతీయ తాత్వికంలో 'బౌద్ధమతం' ప్రాపంచికత

## బౌద్ధం హేతు భౌతికవాద భావనలు

బౌద్ధం హేతువాద భావనలపై నిర్మించ బడింది. బౌద్ధం పూర్తిగా భౌతిక వాదంపై నిల బడింది. మాయలను, అతీంద్రియ శక్తులను పూర్తిగా నిరాకరించింది. మానవతీతమైన దైవశక్తిని తిరస్కరించింది. మానవుని కేంద్రంగా చేసుకొని సమాజం సజావుగా నడవడానికి మనిషి ఆనందంగా జీవించడానికి ఒక ప్రాపంచిక దృక్పథాన్నిఅందించింది బౌద్ధం. ఆత్మ, పరమాత్మ మోక్షం లాంటి విషయాలను పక్కన పెట్టింది. బహుజనుల హితం కోసం,బహుజనుల సుఖం కోసం ధర్మాన్ని బోధంచాలని బుద్ధుడు తన శిష్యులను కోరాడు.

### బౌద్ధం సమతా భావం

బౌద్ధంలో మరొక సుగుణం సమతాభావం.సమతా వాదం ఇరవై శతాబ్దంలో వచ్చిన భావన,బుద్ధుడు 3500 సంవత్సరాల క్రిందటే సమతావాద భావాలను ప్రవేశపెట్టాడు. స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాలను గాని, పేదరికాన్నిగాని,అగ్రవర్ణ నిమ్నవర్గ మనే అంతరాలుగాని చూడలేదు. అలాంటి బేధభావాలు లేకుండా తన సంఘంలో చేరేవాందరిని సమానంగా చూశాడు. అందరిని చూడమన్నాడు. అందువల్లనే తాలి బౌద్ధాన్ని ఆదిమ కమ్యూని జమని చరిత్రకారులు భావిస్తారు.ఈ ప్రపంచం శాశ్వతం కాదని, ప్రపంచంలో ప్రతిదీ మార్పు చెందుతుందని బుద్ధుడు చెప్పాడు.ఈ విషయాన్నేమార్క్స్ ప్రపంచంలో మారనిదల్లా మార్పేనని చెప్పినాడు.కాకపోతే ప్రపంచంలోని ప్రతిమార్పు రెండు విరుద్ధశక్తుల ఘర్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని మార్క్స్ శాస్త్రీయ నిర్ధారణ చేశాడు. బుద్ధుడు చెప్పిన మార్పుప్రకారం పాత సమాజం మారి కొత్త సమాజం వస్తుందనే అర్థాన్ని బుద్ధుడు చెప్పినట్లుగా మనం అర్థంచేసుకోవచ్చు.

### మానవుని అసలైన లక్ష్యం మానవశక్తుల వికాసం.

ఈ లక్ష్యాన్ని బౌద్ధం మనకు అందిస్తుందనేది నిర్వివాదాంశం.మానవశక్తుల వికాసానికి బౌద్ధం మానసిక నైతికభావాలను పెంపొందించుటలో శ్రద్ధ వహించింది.బుద్ధుడు తన ధర్మాలన్నింటికి నైతికతను ప్రాతిపదికగాతీసుకున్నారు. ఒకరు వంద సంవత్స రాలు బ్రతికి వేల కొలది మూగ జీవులను దేవతలకు బలిచ్చినా,ఇదే ప్రేమతో ఒక్క జీవి ప్రాణాన్ని కాపాడిన ఫలితాన్ని అతనికి ఇవ్వలేవని బౌద్ధధర్మం చెపుతుంది. మనిషిని,అతని చెడు ఆలోచనలు, కుటిల చర్యలు మలినపరుస్తాయి.అంతేగాని కేవలం మాంసా హారం తినడం ద్వారా మలినమైపోదని బౌద్ధం స్పష్టం చేసింది. సరదా కోసం, బలికోసం, యుద్ధం కోసం జరిగే ప్రాణహానిని బౌద్ధం పూర్తిగా నిరాకరించింది.

దొంగత నాన్ని, దోపిడిని బౌద్ధం విషే ధించింది. దోపిడిని వ్యతిరేకించింది. దురాశా పూరితమైన వ్యాపారలాభం, దురాక్రమణ చేసే సామ్రాజ్యవాదం, దొంగతనం, దోపిడీల కొనసాగింపే. తమ వ్యాపార లాభాల కోసం సంపన్న దేశాలు ప్రపంచీకరణను వర్ధమాన పేదదేశాలపై రుద్దోచుకుంటున్నాయి.దీనిని బౌద్ధం ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. కాకపోతే బౌద్ధ దేశాలుగా ఉన్న థాయ్ లాండ్,శ్రీలంకమొదలైన దేశాలు ప్రపంచీకరణ దోపిడిని ప్రతిఘటించకపోవడం శోచనీయం.

### అక్రమ సంబంధాలు అనర్ధదాయకం

అక్రమ సంబంధాలు అనర్ధదాయకమని బౌద్ధమే గాక అన్ని మతాలు చెప్పినాయి. మత ధర్మాలు ఎంతోఘోషించినా అక్రమ సంబం ధాలు నేడు సర్వవ్యాపితమైపోయాయి. మానవ సంబంధాలన్ని డబ్బు సంబంధాలుగా మారిపోవడమే దీనికి కారణం. పెళ్ళిళ్ళు ప్రేమ,ఆప్యాయత, అనురాగం అనే పునాదులపై కాకుండా కట్నకానుకలు,కుల సంబంధమైన, మతపరమైన పునాదులపైన జరుగుతుండడమే ఈ అక్రమ సంబంధాలకు కారణం. మాన వాళి మనుగడవివాహం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం కోసం భాగస్వామి ఎంపికలో ఆరోగ్యం, ఆలోచన, హృదయస్పందనకు నేడు చోటు లేకుండా పోయింది. స్వాములు, బాబాలు చేసే లైంగిక కార్యకలాపాలు ధర్మ ప్రవర్తకులను నివ్వెర పరుస్తు న్నాయి. ధర్మ మార్గంలో నడిచేవా రందరూ ఆమోద యోగ్యమైన సెక్సును పాటించడం అవసరమని బౌద్ధం చెప్పింది. మత్తు పదార్థాలను సేవించ రాదని చెపుతుంది. బౌద్ధం.భారతదేశంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని పాటించినవారు బౌద్ధులే. నేడు మద్యాన్ని ప్రభుత్వాలే ఒక ఆదాయవనరుగా భావించి విపరీతంగా లక్ష్యాలను నిర్ణయించుకొని మద్యాన్ని విక్రయిసు న్నాయి. అలాగే చాలా బౌద్ధదేశాల్లో కూడా మద్యం విక్రయం అపారంగా ఉంది.ఇది ఎంతో విస్మయాన్ని కలిగించే అంశం. బౌద్ధం సమాజానికి, పాలకులకు సమానంగా ఈ ధర్మాన్నిచెప్పింది. సత్యాన్ని విదక్షణతో చెప్పు కాని ఎల్లప్పుడు సత్యాన్నే పలుకు,అమరత్వం కంటే సత్యాన్ని ప్రేమించు.నీకు ప్రమాద కరమైనా ఇతరులకు ప్రయోజనకరంగా వుంటే నిజాన్ని నిర్భయంగా చెప్పు' అని బౌద్ధ ధర్మం చెపుతుంది.మనుధర్మం మాత్రం 'కామ సుఖాల్ని పొందటానికి, బ్రాహ్మణుని రక్షణ కోసం అబద్దాలాడవచ్చని చెప్పింది'. వెయ్యి అబద్ధాలాడైనా వివాహం జరిపించమని చెప్పింది.ఇది నైతిక సూత్రాల ఉల్లంఘనే.

### బౌద్ధంలో లింగ వివక్షకు తావు లేదు

బౌద్ధంలో కుల వివక్షత లేదు, లింగ వివక్షత అసలేలేదు. స్త్రీలను పురుషులతో పాటు సమానంగా చూసింది బౌద్ధం. అలాగే బ్రాహ్మణునికి, చండాలునికి మధ్య ఉన్న తేడాలు కూడా బౌద్ధం చూడలేదు.బుద్ధుడు తాను చెప్పిన ధర్మానికి అనుగుణంగా తన బౌద్ధ సంఘంలోకి అంగులీమాలుడనే భయంకర నేరస్థుడ్ని,చండాల యువకుడుసునీతను,బెస్త వాడైన స్వాతిని,పశువుల కాపరి నందుని, మంగలి ఉపాలిని చేర్చుకున్నాడు. అలాగే నాట్య కళాకారిణి ఆమ్రపాలిని, వ్యభిచారిణి విమలను, బానిసకూతురు పూర్ణను,వేటగాని కుమార్తె రంపాను తన బిక్షుణి సంఘంలో చేర్చుకున్నాడు. బౌద్ధ దేశాల్లో స్త్రీలకు ఎలాంటి ఆంక్షలు లేవు. శ్రీలంకలో స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వాలు చాలాకాలం నుంచే వున్నాయి. థాయిలాండ్ లో స్త్రీలు అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఇది బౌద్ధం అందించిచన గొప్ప సుగుణం.మన దేశంలో బౌద్ధ ప్రభావం అంతరించడం వల్ల నిచ్చెనమెట్ల కులవ్యవస్థ,లింగవివక్ష ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

### మానవ జీవితం నైతికత

నైతికతకు అసలైన ప్రమాణం మానవ జీవితమే కావాలి. అంతేకాని వేదాల్లో చెప్పినారనో,స్మృతుల్లోచెప్పినారనో,నైతికతను నిర్ణయించరాదని బౌద్ధం చెపుతుంది.బౌద్ధంలో నైతికత వ్యక్తి కేంద్రమైనది. ఆచరణలో దాని ప్రతిఫలం పరోపకారం. ఇతరులను ప్రేమించ టానికి, మనిషికి సహజాతంగా ఉన్న మాన వీయ గుణాన్నిపెంపొందించటానికి నైతికత దోహదం చేస్తుంది. ప్రజ్ఞ,స్వేచ్ఛ, సౌంద ర్యంలో పరిపూర్ణత సాధించటమే మనిషి అంతిమ లక్ష్యం. బౌద్ధంలోని ఆదర్శ మానవత్వం మనిషిలో ఇలాంటి గుణాలను ప్రేరేపిస్తుంది. మనం చనిపోవటం ఖాయం.కాబట్టి తిని తాగి సుఖాలు అనుభవించుదామని భౌతికవాదులైన చార్వాకులుచెప్పేవారని ప్రాచీన గ్రంథాలు



చెపుతున్నాయి.ఈ సుఖవాదాన్ని బౌద్ధం తిరస్కరించింది. నియమబద్ధ జీవితం ద్వారానే మనిషి సోమరితనాన్ని, కోపాన్ని, వదలి పెట్టగలడని బౌద్ధం చెపుతుంది. ఆత్మనిగ్రహం వస్తుంది.కోపంనశించి ప్రేమగా వుంటారు. అందరిచేత గౌరవింపబడతారు. ప్రపంచం ఏర్పడిన నాటి నుండి ప్రతిదీ ఒక పరిణామక్రమంలో జరిగింది. వానరుడు వరుడుగా మారే క్రమంలో మనిషి తనలోని జంతు లక్షణాలను ఒక్కొక్కదాన్ని వదులు కుంటూ వైతికతను జీవన సూత్రంగా చేసుకున్నాడు.సమాజంలోమంచి పనులు చేయడం ద్వారా దుఃఖవిముక్తి పొందడానికి మార్గాన్ని ఏర్పరచుకోవచ్చని బౌద్ధం చెప్పుతుంది.

### బుద్ధుడు సత్యానుసారం

బుద్ధుడు చెప్పిన కొన్ని సత్యాలసారం ప్రపంచంలో కనిపించే విషయాలను ఉన్నది ఉన్నట్లుగా చూడాలి.మన స్వంత ఆలోచనలను చొప్పించరాదు,ఆపాదించరాదు.దీనినే మనం వస్తుగత పద్ధతి అని అంటాం.స్వీయమానసిక ధోరణి పనికిరాదు.శాస్త్రీయ ఆలోచనకు ఇది తొలి మెట్టు. ప్రకృతిలోని ప్రతిదీ వివిధ కారణాల ద్వారాలనే ఆస్థిత్వంలోకి వస్తుంది.ఇది కార్యాకరణ సంబంధాన్ని తెలియజేస్తుంది. హేతువాద భావాలకు ఇది ప్రాతిపదిక. ప్రపంచంలోని ప్రతి వస్తువు మార్పు చెందక తప్పదు. దీనిని మార్క్స్ కొంత మార్పు చేశాడు. వస్తువులోని మార్పు అంతర్గత,బాహ్య ఘర్షణ కారణాల వలన జరుగుతుందన్నాడు.జీవాత్మ పరమాత్మ అనేవి లేవు. ఇవి కేవలం భావాలలో ఉన్నవే తప్ప వాస్తవం కాదు. అజ్ఞానం (అవిద్య) కారణంగానే ప్రజలంతా శారీరక మానసిక దు:ఖాలు అనుభవిస్తున్నారు.ఏదో దానంతటదే జరుగదు.ప్రతి మార్పు మరొకదానితో పరస్పర సంబంధం కలిగి ఉంటుంది.ఐన్ స్టీన్ సాపేక్షతాసిద్ధాంతం దీనిని ధృవపరుస్తోంది.

### బుద్ధుడి మార్గాలు....

బుద్ధుడు మనిషి ప్రవర్తనను నియంత్రించుకోవడానికి ఎనిమిది మార్గాలను వివరించాడు.అవన్ని పూర్తిగానైతికత మీద ఆధారపడినవే.ఈ మార్గాలతో పాటు ధ్యానాన్ని ప్రవేశపెట్టాడు బుద్ధుడు.దీనిని విపస్సన ధ్యానం అంటారు.ఈ ధ్యానం అతీంద్రియ శక్తులను సాధించేందుకు కాదు.మన ఆలోచనలను సంకల్పం ద్వారా ప్రవర్తనను క్రమబద్ధం చేసు కోవచ్చు. అందువల్ల బౌద్ధంలో ధ్యానానికి ప్రముఖ స్థానం ఉంది.బుద్ధుడు తాను చెప్పినవే సత్యాలుగా తీసుకోవాలని చెప్పలేదు.ఎవరికి వారు తమ అనుభవం ద్వారాసత్యాన్ని గ్రహించాల న్నాడు. ప్రపంచం శాశ్వతమా ? అశా శ్వతమా ? విశ్వం పరిమితమా ? అపరి మితమా ? లాంటి ప్రశ్నలు మన జీవనయానానికి ఏమాత్రం తోడ్పడవన్నాడు. ఆనాటి సమాజానికి బుద్ధుడు చెప్పింది సరి పోయింది. కాకపోతే విశ్వం గురించి ఏర్పడిన ప్రశ్నలతోనే మానవ విజ్ఞానం,మేధస్సు వికసించింది.సమాజానికి శక్తినిచ్చే న్యాయం, సహనం, ప్రేమ,మైత్రి దయ సోదరభావం మొదలైన గుణాలను అలవర్చుకోవాలని బుద్ధుడు చెప్పాడు.

### బౌద్ధం ఒక మతం కాదు...

బౌద్ధం ఒక మతం కాదు.అదొక జీవన విధానం.ఇందులో రెండు పద్ధతులున్నాయి. ఒకటి గృహస్తుగా బౌద్ధాన్ని పాటించడం. మరొకటి బిక్షువుగా మారి బౌద్ధాన్ని పాటించడం. గృహస్తు పంచశీల పాటించాలి. బిక్షువు పంచశీల,అష్టాంగ మార్గాలు పాటించాలి. బౌద్ధం పలాయనవాదం కాదు. నిరాశా వాదం అంతకంటే కాదు. ఇది కోరి కలను త్యజించమంటుంది.అంటే అభివృద్ధిని ఆపేయమని చెప్పినట్లు కాదు.కొన్ని నియమాలను పాటించడం ద్వారా జీవనాన్ని గడపమంటుంది.అంతే.మనిషి తన్ను తాను ప్రజాకోట చేసుకోవడానికి, తనపై తాను అదుపు సాధించుకోవడానికి అనువైన ధర్మం బౌద్ధ ధర్మం.

# మానవ అక్రమ రవాణా అంటే అంగట్లో మానవత్వాన్ని అమ్ముకోవడమే

మనిషి స్వేచ్ఛగా స్వతంత్రంగా రాజ్యాంగబద్ధంగా జీవించవలసినది పోయి కొద్దిమంది అక్రమార్కుల ప్రయోజనాలు అక్రమార్జన కోసం. ముక్కు పచ్చలారని పిల్లల నుండి ముదిమి వయస్సు వరకు అక్రమ రవాణాకు బలి కావడం ఆందోళన కలిగిస్తున్న విషయం. దీనికి గల కారణాలను, అమలవుతున్న వివిధ రూపాలను, అరికట్టడానికి గల మార్గాలను అన్వేషించకపో తే ఈ జాడ్యం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది . కొందరి ఆనందం కోసం, కొన్ని కుటుంబాల సంతోషం కోసం, కొందరు వ్యక్తుల లైంగిక వాంఛలు తీర్చడం కోసం లక్షలాది మంది బలి పశువులు కాకముందే ఉన్న చట్టాలు, తీసుకున్న పథకాలు ,ప్రభుత్వ చిత్తశుద్ధికి స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు ప్రజలను కలుపుకొని పోయినట్లయితే ఈ దురాగతాన్ని అంతం చేయడం పెద్ద కష్టమేమీ కాదు. రాజకీయ అండ ప్రభుత్వాల ప్రమేయంతోనే కొంతవరకు ఇలాంటివి నడుస్తున్నట్లు విమర్శలు వస్తున్న వేల రాజకీయ నియంత్రనను అడ్డుకోవడానికి వెనుకాడకపోతేనే ఈ దుర్మార్గాన్ని కట్టడి చేయగలము. కనుక పౌర సమాజం యొక్క బాధ్యత కూడా అనిర్వచనియమైనదని చెప్పడంలో సందేహం లేదు .అక్రమ రవాణాకు గల కారణాలను లోతుగా అన్వేషించినట్లయితే తొందరగా ఇలాంటి పనులకు లొంగిపోయి తమను తాము ఆత్మార్పణ చేసుకోవడం అంటే బలవంతమైన కారణాలు ఉంటే తప్ప సాధ్యం కాదు1 ఉపాధి సౌకర్యాలు లేకపోవడంతో ఆందోళన కలిగిన కుటుంబాలు2 కొన్ని కుటుంబాల యొక్క పేదరికం 3 పాలకుల రాజకీయ నాయకుల యొక్క అక్రమ ముఠాల యొక్క అవినీతి3 లైంగిక వాంఛల పట్ల ప్రభలమైనటువంటి ఆరాటం4 వివిధ ప్రాంతాలు దేశాల మధ్య ఆర్థిక అసమతౌల్యత 5ఇతర దేశాలకు వెళ్లి అక్రమంగా పెద్ద మొత్తంలో సంపాదించుకోవచ్చు అని అత్యాశ కొన్ని ప్రాంతాలలో జాతులు కులాలు లింగ వివక్షత కారణంగా వెలివేయబడ్డ వారి యొక్క ఆత్మఘోష7 సరిహద్దు ప్రాంతాల మధ్యన ఉన్నటువంటి నియంత్రణలను రెండు దేశాలు ఉల్లంఘించడం వంటి ప్రధానమైన కారణాల వలన ఈ అక్రమ రవాణా సజావుగా సాగిపోతుంటే పేదలు స్త్రీలు బాలికలు ముఖ్యంగా లైంగిక వాంఛలు తీర్చడానికి తమ పేదరికాన్ని కారణంగా చూపి ఇలాంటి ముఠాల ఉచ్చులో పడుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాదు ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు ముస్లిం దేశాలకు ఇక్కడి నుండి పేద వర్గాలకు చెందిన స్త్రీలను సరఫరా చేయడం అనేది నిరంతరం కొనసాగుతున్న ప్రక్రియ. కారణాలు తెలిసిన తర్వాత వాటి మూలాలను వెతికే క్రమంలో సామాజిక రాజకీయ బాధ్యత కూడా ప్రభుత్వాలపై ఉన్నది అని తేలిపోతున్నది. అనేక కుటుంబాలకు పేదరికముంది ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచినట్లయితే ఇలాంటి వాటికి దూరంగా ఉండే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. ఇక ఏ రూపాలలో అక్రమ రవాణా కొనసాగుతున్నదో ఆలోచిస్తే కూడా దానిని కట్టడి చేయడానికి వీలుంటుంది. బలవంతపు వ్యభిచారం రూపంలో సాంఘిక మతపరమైనటువంటి కారణాలతో దేవదాసి జోగిని మాతంగి సంస్కృతిని పెంచి పోషించి స్త్రీలకు వీరందరికీ అసభ్యత అశ్లీల రచనలు నీలి చిత్రాలు చూపించడం ద్వారా లైంగిక వాంఛలను పెంపొందించి లైంగిక దాడులకు అవసరమైన వారికి వీరిని సరఫరా చేస్తుంటారు .ం- కారణాలు ఏవైనా అక్రమ రవాణాకు గురైన వారితో భిక్షాటన చేయించి డబ్బు సంపాదించడం, వారిని హింసించడం, బాధించడం, కొన్ని సమయాల్లో అవయవాలను తొలగించి అమ్ముకొని వారిని దివ్యాంగులుగా మార్చి బిక్షాట న చేయించడం కూడా జరుగుతున్నట్టు తెలుస్తున్నది. అవయవాలను తొలగించి అక్రమ వ్యాపారం చేస్తూ లొంగిపోయిన వారితో అక్రమ వ్యాపారాలను పెద్ద ఎత్తున చేయించి తప్పించుకునే ప్రయత్నం చేయడం కూడా ఇందులో ఒక భాగం . ఇక లొంగిపోయిన వారితో కూలి ఇవ్వకుండా పని చేయించుకోవడం, వారికి భోజనము దుస్తులు ఇవ్వకుండా చిత్రహింసలకు గురి చేయడం, తోటి మనిషిగా చూడకపోగా బానిసలుగా వ్యవహరించడం , ఇండ్లలో పని చేయించడం, వ్యవసాయ కూలీలుగా మార్చి పెట్టి చాకిరీ చేయించడం , నిర్మాణ రంగంలో బలవంతంగా పనులు చేయించి వారి ద్వారా సొమ్ము చేసుకోవడం కూడా అక్రమ రవాణా ద్వారా జరుగుతున్నటువంటి అక్రమ వ్యాపారంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది . అక్రమ రవాణా ద్వారా వినియోగించుకుని లబ్ధిత్వం పొందుతున్న కొన్ని రంగాలు.

### కొన్ని అధ్యయనాలు పరిశీలనల ద్వారా ఈ క్రింది గణాంకాలను పొందుపరచడం జరిగింది.

-లైంగిక వ్యాపారంకై 38 శాతం మందీని వాడుకోవడం

ఇళ్లల్లో బలవంతపు చాకిరికి 28 శాతం మందిని వాడుకోవడం.

ఏడు శాతం మందిని బలవంతంగా వెట్టి పని చేయించడం.

- ఆసుపత్రులు హొటలలో చాకిరీ కోసం 4 శాతం మందిని వాడుకోవడం.
- బట్టల దుకాణాలు ఆహార పదార్థాల తయారీలో బాల కార్మికులను 3 శాతం వాడుకోవడం.
- ఇక ఇతరత్రా పనులలో 10 శాతం మందిని వాడుకోవడం ద్వారా బలహీనమైనటువంటి పరిస్థితులు ఉన్నటువంటి వర్గాలకు చెందిన వారిని వారి సొంత జీవితం లేకుండా చేస్తూ జీవితాన్ని తాకట్టు పెట్టే విధంగా ప్రోత్సహించి లబ్ధి పొందడం వలన ఈ అమానవీయ పద్ధతులకు వెంటనే చరమగీతం పాడాల్సి ఉన్నది.

19 56 లో చట్టం చేసి 86 లో సవరణ చేసిన ప్రకారంగా

ఈ చట్టాన్ని ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ ఆక్ట్ గా పిలుస్తారు . దీని ప్రకారంగా సంబంధిత నే రస్తులకు ఏడేళ్ల నుంచి గరిష్టంగా జీవితాంతం శిక్ష అవకాశం భారతదేశంలో ఉన్నది .

ఇక 1994లో చేసిన ట్రాన్స్ ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ యాక్ట్ ప్రకారంగా అవయవాల మార్పిడి ద్వారా అక్రమ ద్రవ్య ఆర్జన చేసిన వారిని శిక్షించే అవకాశం ఉంది.

2000 సంవత్సరంలో చేసినటువంటి జువైనల్ జస్టిస్ కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ యాక్ట్ 2000కు 2006, 2011లో సవరణలు జరిగినవి దీని ప్రకారంగా మైనర్లుగా ఉండి నేరం చేసిన వారికి శిక్షించే అధికరణలు ఈ చట్టంలో ఉన్నాయి.

ఇక దేశవ్యాప్తంగా కొన్ని పథకాలు అమలవుతున్న సందర్భంలో ఆ పథకాలు ఏ రకంగా అక్రమ రవాణాను అడ్డుకుంటున్నాయో తే ల్చుకోవలసిన అవసరం మాత్రం పాలకులపైన ఎక్కువగా ఉంటుంది.

### ఉజ్వల 2007:-

మహిళలను అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి ముఠాకు అడ్డుకట్ట వేసి నిషేధించడానికి బలైన వారికి రక్షణ కల్పించడానికి ఈ పథకాన్ని ఉద్దేశించడం జరిగింది.

బాధి త మహిళలను రక్షించే విషయమై అవసరమైతే పునరావసం కల్పించే గ్రామంలో వీరి కి శిక్షణ అవగాహనను కల్పిస్తారు. చైతన్యం చేసి తమ జీవితాలను చక్కబెట్టుకునే విధంగా తీర్చిదిద్దడం ఈ పథకం యొక్క ఉద్దేశం.

# రాజ్యాంగం కాగితంపై గీత కాదు.. ఆచరణలో మహాశక్తి

## మల్లన్నపేట సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి-మల్లారెడ్డి

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 3 నేషనలిస్ట్ వాయిస్:**



రాజ్యాంగం అనేది కేవలం కాగితంపై రాసిన అక్షరాల కూర్పు కాదని, అది సామాన్యుడికి రక్షణ కల్పించే ఒక మహాశక్తి అని మల్లన్నపేట గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి-మల్లారెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమం ఈ వారం కూడా అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ దంపతులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ శిల్పిగా బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ఈ హక్కును కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తుచేశారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాంగేమ్ కళ్యాణ్, ఐతరవేణి మధు, చెన్నాడి కృష్ణారావు, కాడబండ వెంకన్న, గాజం గంగయ్య శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, సీపెల్లి పోశయ్య, జేరిపోతుల పోశయ్య, జేరిపోతుల సంతోష్‌తో పాటు పలువురు అంబేద్కర్ వాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో "సైబర్ క్రైమ్" ను అడ్డుకోగలం

**(ఆదిలాబాద్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే**

ఈ వారం సైబర్ క్రైమ్ లో 18 ఫిర్యాదులు నమోదు. ఆర్థిక నేరాలలో గంటలోపు 1930 కి సంప్రదించాలి. యువత, మహిళలు, ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు అన్ని రంగాల వారిని చేస్తున్న సైబర్ నేరగాళ్లు. జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, ఏఐ మెసేజ్ వీడియో ఫ్రాడ్, హనీ ట్రాప్, ప్రస్తుతం మనీలాండరింగ్ అంటూ మోసాలు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల ప్రజలు అప్రమత్తతతో ఉంటూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆర్థిక నేరాలు జరిగిన సందర్భంలోనైనా వెంటనే 1930కు సంప్రదించి సహాయం పొందవచ్చును తెలిపారు. ఆర్థిక నేరాలలో "గోల్డెన్ హవర్" ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న సొమ్ము తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలను నిరుద్యోగులను, యువకులను అత్యాశ చూపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో ప్రజలు సైబర్ నేరగాల ఉచ్చులో పడుతున్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని వారి మాటలను నమ్మవద్దని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జాబ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, బిజినెస్ లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, హనీ ట్రాప్, మనీలాండరింగ్ అంటూ ప్రజలను అక్షరాస్యత లేని వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని వారి మాటలను నమ్మవద్దని, ఎలాంటి సందేహాల కైనా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో నమోదైన పలు సైబర్ నేరాల కు సంబంధించిన వివరాలుజైనథ్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద సోషల్ మీడియాలో స్క్రిప్ట్ రాయడం పై ఉద్యోగం అంటూ బాధితుని వద్ద 6000 రూపాయలను మోసం చేయడం జరిగింది. ఉట్నూరు మండలంలో ఒక బాధితుని వద్ద ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని 1,95 వేల రూపాయలను మోసం చేయడం జరిగింది. ఇచ్చోడ మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ ఏపీకె ఫైల్స్ ద్వారా ఫోన్ లోని డాటా చోరీకి గురి అయ్యి బాధితున్ని తిరిగి బ్లాక్ మెయిల్ చేయడంతో ఫిర్యాదు చేయడం జరిగింది. పట్టణంలోని ఒక మహిళకు ఇన్స్టాగ్రామ్ లో దుస్తులను ఖరీదు చేస్తే తిరిగి ఇచ్చే క్రమంలో, నకిలీ కస్టమర్ కేర్ ద్వారా 5000 రూపాయలను మోసపోవడం జరిగింది. మావల మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ హెల్త్ పాలసీ పేరుతో పదివేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తస్కరించడం జరిగింది. ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నందున ప్రజలు వీటి పట్ల అప్రమత్తతతో వ్యవహరిస్తూ సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.




# శ్రమ దోపిడీ చేసే వారికి శ్రమశక్తి అవార్డులా!!

- -బండ కింద చెమటను రక్తంగా మార్చే కార్మికుడికే చెందాలి శ్రమ శక్తి అవార్డు!!
- -ఈ నియమాన్ని ప్రభుత్వ మరిచిందా ??
- కార్మిక నాయకులు మరిచారా?
- - పలుకుబడి కలిగిన మంత్రులు మరిచారా??
- -శ్రమశక్తి అవార్డు గ్రహీతల ఖద్దరు దుస్తులపై కార్మిక వర్గం తీవ్ర ఆరోపణలు
- -కార్మికుల పక్షాన తీవ్రంగా విమర్శిస్తున్న హెచ్ఎంఎస్ యూనియన్
- -హెచ్ఎంఎస్ యూనియన్ ఏపీ ఏ ఉపాధ్యక్షులు శాంతి స్వరూప్
- -డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోషిక అశోక్

**గోదావరిఖని మే 03 నేషనలిస్ట్ వాయిస్**





రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తూ చెమటనే రక్తంగా మార్చి బండ కింద పనులు చేస్తూ నిత్యం పుట్టి పెరిగేలాంటి పనులు చేస్తున్న కార్మికులకు శ్రమశక్తి అవార్డు ఇవ్వాలనేది నియమావళి ఈ శ్రమ శక్తి అవార్డు గ్రహీతలను ఎంపిక చేయడం కోసం ప్రత్యేకంగా అన్ని రంగాల నేర్పలలతో కలిసి కమిటీ వేయడం జరుగుతుంది. ఇది 80వ దశకం వరకు ఈ పద్ధతి ప్రకారంగానే శ్రమశక్తి అవార్డులను ప్రధానం చేసేవారు అప్పుడు అసలైన కార్మికులకి శ్రమశక్తి అవార్డు వస్తే టోటల్ ఆ పరిశ్రమలోనే ఎంతో సంతోషం ఆనందాలు వెల్లి విరిసేటివి. కానీ 90వ దశకం నుండి ఈ శ్రమశక్తి అవార్డులను గ్రహీతలను ఎంపిక చేయడంలో ప్రభుత్వ ఆధిపత్యం కార్మిక శాఖ మంత్రిగా చొరవతో ఈ పద్ధతినే పక్కకు పెట్టి వారికి అనుకూలంగా ఉండే వారికి ఏనాడు కూడా కష్టించి పని చేయని వారికి ఖద్దరు చొక్కాలు వేసుకొని కాలికి బురద అంటకుండా తిరిగేవారికి ఈ శ్రమశక్తి అవార్డులు వస్తున్నాయని అపవాదాలు కొనసాగుతూనే వస్తున్నవి రెండు రోజుల క్రితం జరిగిన శ్రమ శక్తి అవార్డు గ్రహీతల్లో సింగరేణి సంస్థకు చెందిన వారు ఒక్కనాడు కూడా బండ కిందికి దిగి పని చేసింది లేదు ఒక్కనాడు కూడా తట్టా చెమ్మస్ పట్టుకొని బొగ్గు పేల్లలు ఎత్తుకొని డబ్బులు నింపినది లేదు ఒక్కనాడు కూడా కార్మికుల కష్టాలను వారి సంక్షేమాన్ని గమనించింది లేదు చర్చించింది లేదు అలాంటి వారికి అలాగే వారంతా కూడా యాజమాన్యం తొత్తులుగా ప్రభుత్వ కార్మిక శాఖ నాయకులకు తొత్తులుగా యాజమాన్యంకు తొత్తులుగా కొనసాగుతూ ఉన్న వారికే ఈ అవార్డులు ఇవ్వడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదంటూ హెచ్ఎంఎస్ ఏపీఏ ఉపాధ్యక్షులు శాంతి స్వరూప్ అలాగే హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోశిక అశోకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ యూనియన్ నాయకులతో పాటు మిగతా యూనియన్ నాయకులు కూడా ఈ అవార్డు గ్రహీతలకు ఇచ్చిన శ్రమశక్తి అవార్డులపై తీవ్రంగా ఆరోపణలు చేస్తున్నారు ఒకే యూనియన్ ఐ ఎన్ టి సి కి చెందిన నలుగురికి ఈ శ్రమశక్తి అవార్డులు రావడం వెనుక కార్మిక శాఖ మంత్రి రాష్ట్ర ప్రభుత్వం ది రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న గుర్తింపు సంఘాల నాయకుల ఆలోచన విధానం పైనే వచ్చిందని ఆరోపణలు తీవ్రంగా అన్ని గనుల పైన చర్చ జరుగుతుంది ఇది ఇలా ఉంటే ఏఐటీయూసీ , బి ఎం ఎస్, సి ఐ టి యు ఐఎఫ్టియు లాంటి సంఘాల నాయకులు ఈ శ్రమశక్తి అవార్డు గ్రహీతల విధానంపై తీవ్రంగా దుమ్మెత్తి పోస్తూ అటు ప్రభుత్వాన్ని అటు కార్మిక శాఖ మంత్రిని యాజమాన్యాన్ని నిలదీస్తున్నారు ఎప్పుడైనా కొంత మేరకు కొందరికి న్యాయం జరిగేది కానీ ఈసారి వచ్చిన నాలుగు శ్రమశక్తి అవార్డులు కేవలం ఐఎన్టిసి యూనియన్ కి అందులో మంత్రికి వత్తాసు పలికే వారికి ఆ సంఘ నాయకుడికి వత్తాసు పలికే వారికి ఇవ్వడం సిగ్గుచేటుగా ఉందని వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు శ్రమశక్తి అవార్డు గ్రహీత అంటే ఎంతో విలువైన అటువంటి పరిస్థితి అలాంటి వాటిని తుంగలో తొక్కి ఖద్దరు బట్టలు వేసుకొని తెల్లటి షూస్ వేసుకొని బట్టలకు బొగ్గు దుమ్ము పడకుండా అంటకుండా తిరిగేవారికి ఏసీ కార్లు తిరిగేవారికి ఇవ్వడం వెనుక సింగరేణి టోటల్ చరిత్రలోనే కార్మిక రంగం అంతా కూడా తీవ్రంగా విమర్శిస్తుంది వ్యతిరేకిస్తుంది. దీనిపై ఒకసారి మళ్లీ పునరాగం చేయాలని అందరూ కూడా విజ్ఞప్తి చేస్తున్నారు హెచ్చరిస్తున్నారు శ్రమశక్తి అవార్డు పొందిన గ్రహీతలో రాష్ట్ర ప్రభుత్వంలో ఒక ప్రముఖ పాత్ర పోషించే నాయకుడి పిఏ వికాస్ యాదవ్ అలాగే కార్మిక శాఖ మంత్రికి అతి దగ్గర పిఏ మల్లికార్జున్ అలాగే ఆర్.జి.3 ఐఎన్టిసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి శ్రీరాంపూర్ ఐఎన్టిసి వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు లకు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో మీరు కార్మికులకు చేసిన సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేకత ఏమిటో ఏ కారణం మీద వీరికి అవార్డులు ఇచ్చారుయాజమాన్యం తప్పకుండా శ్వేత పత్రం రిలీజ్ చేయాలని వీరి డిమాండ్ చేస్తున్నారు

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు మరియు బెదిరింపులకు పాల్పడిన నిందితుడి అరెస్ట్ - పోక్సో చట్టం కింద కేసు నమోదు.

**(హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక ప్రతినిధి మే 3**

గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ బజార్ ప్రాంతంలో ఒక మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తక్షణమే ఎఫ్.ఐ.ఆర్ (ఖీ×=) నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

ఏప్రిల్ 30, 2026 అర్ధరాత్రి సమయంలో బాధితురాలు తన తండ్రి మరియు అత్తతో కలిసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం:

తేదీ మరియు సమయం: ఏప్రిల్ 28, 2026, మధ్యాహ్నం సుమారు 14:30 గంటలకు.

నిందితుడు: శైలేందర్ సింగ్. ఘటన: బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయం చూసి నిందితుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. నిందితుడు బాధితురాలి తమ్ముళ్లకు "టీ పొడి" తీసుకురావాలని డబ్బులిచ్చి బయటకు పంపాడు. వారు వెళ్ళిన తర్వాత బాధితురాలి బెడ్ రూమ్‌లోకి ప్రవేశించి:1. ఆమెపై భౌతిక దాడికి దిగి, బలవంతంగా లొంగదీసుకుని ఆమె శీలాన్ని భంగపరిచేలా ప్రవర్తించాడు.

2. బాధితురాలు కేకలు వేయకుండా నిందితుడు ఆమె నోరు గట్టిగా నొక్కిపెట్టాడు. దీనివల్ల ఆమెకు ఊపిరి అందక కాసేపు స్పృహ కోల్పోయింది.

3. అనంతరం ఈ విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించడమే కాకుండా, బాధితురాలి కుటుంబ సభ్యులు నిలదీసినప్పుడు తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని వేడుకున్నాడు.

ఏప్రిల్ 30వ తేదీ తెల్లవారుజామున 01:00 గంటలకు అందిన రాతపూర్వక ఫిర్యాదుపై గోషామహల్ పోలీసులు తక్షణమే స్పందించి, క్రైమ్ నెం. 151/2026 కింద ఈ క్రింది సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు: భారతీయ న్యాయ సంహిత (దీచీూ): సెక్షన్లు 74, 75, 76 (లైంగిక వేధింపులు మరియు శీలాన్ని భంగపరచడం), 351 మరియు 352 (నేరపూరిత బెదిరింపులు మరియు దాడి). పోక్సో చట్టం: సెక్షన్ 7 తో కలిపి సెక్షన్ 8 (మైనర్లపై లైంగిక దాడి) బాధితురాలికి మరియు ఆమె కుటుంబానికి న్యాయం చేకూర్చేందుకు పోలీసులు అన్ని చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. మహిళలు మరియు చిన్నారుల భద్రతకు తాము కట్టుబడి ఉన్నామని, ఇటువంటి దారుణమైన నేరాలు జరిగినప్పుడు ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

## బండ్ల గణేష్ కూతురు నిచ్చితార్థ వేడుకకు హాజరైన టిఆర్ఎస్ యువ నేత వై.రవీందర్ యాదవ్

**(హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక ప్రతినిధి మే 3 )**

ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ కూతురు జననీ నిచ్చితార్థ వేడుకలో షాద్ నగర్ బిఆర్ఎస్ యువ నాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో దంపతులు కాబోయే జనని రవితేజలను ఆశీర్వదించారు. పార్క్ హయాత్ హోటల్ లో జరిగిన ఈ వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై వారికి శు భాభినందనలు తెలియజేశారు.



## రోడ్డు భద్రతకై డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు: 445 కేసులు నమోదు

**(హైదరాబాద్: నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక ప్రతినిధి మే 3 )**

నగరంలో రోడ్డు భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మే 01, 2026 మరియు మే 02, 2026 తేదీల్లో రెండు రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 445 మంది డ్రైవర్లు పట్టుబడ్డారు.

వాహనాల వారీగా వివరాలు:

పట్టుబడిన వారిలో 371 మంది ద్విచక్ర వాహనదారులు (ఒషీ-ఎష్ట్రవవశ్రీవతీం), 26 మంది త్రిచక్ర వాహనదారులు (ఒష్ట్రతీవవ-ఎష్ట్రవవశ్రీవతీం) మరియు 48 మంది నాలుగు చక్రాల వాహనాలు (ఖీశీబతీ-ఎష్ట్రవవశ్రీవతీం) లేదా ఇతర వాహనాల డ్రైవర్లు ఉన్నారు.

మద్యం స్థాయిల (దీూజ రావజవశ్రీం) వివరాలు:నమోదైన కేసుల్లో రక్తంలో ఆల్కహాల్ శాతం (దీూజ) ఆధారంగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:30-50: 99 కేసులు51-100: 173 కేసులు

101-150: 100 కేసులు

151-200: 42 కేసులు

201-250: 11 కేసులు

251-300: 12 కేసులు

300 పైన: 08 కేసులుమద్యం సేవించి వాహనాలు నడిపే నిబంధనల ఉల్లంఘనపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని (వతీశీ ఒశీశ్రీవతీఋఅఎవ), ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు అందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు



# జాతీయస్థాయి సెప్టోబాల్ క్రీడలకు గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థి ఎంపిక

## గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్

**పెద్దపల్లి టౌన్,మే 03,నేషనలిస్ట్ వాయిస్**

గత నెల జగిత్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సెప్టో బాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్,పెద్దపల్లి విద్యార్థి ఎస్.వర సిద్ధు 9వ తరగతి పెద్దపెల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి,ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించాడు.ఈ నెల 5 నుండి 7 వరకు హైదరాబాదులో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటాడు.ఈ ఏంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించి జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ చాటాలని అన్నారు.ఈ విషయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్ మరియు విద్యార్థి తండ్రి సంజీవ రాజ్ సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.




# గ్రామపంచాయతీ కార్యాలయ అభివృద్ధికి శ్రీకారం అదనపు గది నిర్మాణ పనుల ప్రారంభం

## గ్రామ స్వపరిపాలనలో వసతుల కల్పనే ధ్యేయం సర్పంచ్ పల్లె మాధవి నారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 03, నేషనలిస్ట్ వాయిస్**

గ్రామస్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు సర్పంచ్ పల్లె మాధవి ఆదివారం నారాయణ తెలిపారు.ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో అదనపు గది నిర్మాణం మరియు భవన మరమ్మత్తు పనులను ఆమె కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె మాధవి నారాయణ మాట్లాడుతూ
రోజురోజుకూ పెరుగుతున్న పరిపాలనా పనులు,ప్రజల అవసరాల దృష్ట్యా కార్యాలయంలో అదనపు గది నిర్మాణం తప్పనిసరి అయిందని పేర్కొన్నారు.పాత భవనానికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి, కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఈ పనులను నాణ్యతతో,త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి శేఖర, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక తో పాటు వార్డు సభ్యులు పిడుగు స్వప్న, దొంతుల అఖిల్, కుంభం స్వాతి,చిమ్మనవెన దేవిక, మల్లేష్, అంతరువుల రాజమ్మ మరియు కారోబార్ శంకర్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజన్న మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జర్నలిస్ట్ కాలనీ పార్క్ లో స్వచ్ఛ భారత్

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్ మే 3 :-**

ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనిలో గల పట్టణ ప్రకృతి వనం ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వనం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వారం ఒక గంట నినాదంతో నిర్వహిస్తున్న ఈ స్వచ్ఛ కార్యక్రమం 52వ వారానికి చేరుకుందన్నారు. పట్టణ ప్రకృతి వనంకు సేద తీరేందుకు వచ్చే కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రంగణాన్ని శుభ్రం చేశామన్నారు. శుభ్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకోసం ప్రతి వారం నిర్వహించే స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బట్టు సుమన్, గణేష్, చోల రాకేష్, రాహుల్ రాజ్, జహీర్, అనిరుద్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్యాలయ అభివృద్ధికి శ్రీకారం అదనపు గది నిర్మాణ పనుల ప్రారంభం

గ్రామ స్వపరిపాలనలో వసతుల కల్పనే ధ్యేయం సర్పంచ్ పల్లె మాధవి నారాయణ

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 3 నేషనలిస్ట్ వాయిస్:**

మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బీఆర్ఎస్ ప్రయోజనాల కోసం పనిచేశారని, ఇప్పుడు ఆయన అసలు రంగు బయటపడిందని వారు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కాదు.. అంతా సొంత లాభమే 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో జీవన్ రెడ్డి సాధించిందేమీ లేదని నాయకులు ఎద్దేవా చేశారు. జేఎన్టీయూ నిర్మాణం నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు ఆయన చేసినవన్నీ తన సొంత ప్రయోజనాల కోసమే తప్ప, ప్రజల కోసం కాదని మండిపడ్డారు. రైతు నాయకుడినని చెప్పుకునే జీవన్ రెడ్డి, జిల్లాకు ఒక్క రైతు ఆధారిత పరిశ్రమను కూడా ఎందుకు తీసుకురాలేకపోయారుజీవన్ రెడ్డి అంటేనే పదవీ కాంక్ష, కుటుంబ పాలన, మరియు నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచడమేనని ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీని కలిస్తే జైలుకు పంపారాగతంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీని కలిసినందుకు, అప్పట్లోనే కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించి, వారిని పార్టీకి దూరం చేసిన ఘనత జీవన్ రెడ్డిదేనని ఆరోపించారు. క్రమశిక్షణ గల కార్య కర్తలను అణగదొక్కడమే ఆయన నైజమని పేర్కొన్నారు. బట్టబయలైన కేసీఆర్ - జీవన్ రెడ్డి బంధం

కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని గొంతు చించుకున్న జీవన్ రెడ్డి, ఇప్పుడు మాట మారుస్తున్నారని వారు మండిపడ్డారు. పార్టీ మార్పు యోచనతో



కేసీఆర్ మరియు జీవన్ రెడ్డిల మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బహిర్గతమైందని విమర్శించారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైపే కాంగ్రెస్ శ్రేణులురాబోయే రోజుల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలన్నీ పూర్తి స్థాయిలో పనిచేస్తాయని వారు స్పష్టం చేశారు. అలాగే మాజీ మంత్రి చుట్టూ ఉన్న “గద్దె బ్యాచ్” తమ తీరు మార్చుకోవాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీపై అనవసర వ్యాఖ్యలు మానుకోవాలని, ఇకపై జగిత్యాలలో జీవన్ రెడ్డి రాజకీయ పతనం మొదలైందని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.

# రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, మే 3 :**

రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేశ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు వడదెబ్బ గురించి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉపయోగం గురించి అవగాహన కలిగిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను బస్టాండ్, పెర్కిట్, మామిడిపల్లి తదితర ప్రాంతాల్లో ప్రయాణికులకు, ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్ల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ చైర్మన్ గా డాక్టర్ బేతు గంగాధర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేశ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షుడు జింధం నరహరి, కార్య నిర్వాహణ కార్యదర్శి పట్వారి తులసీ కుమార్ లు మాట్లాడుతూ ఈ తీవ్ర ఎండల్లో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరంలో నీరు, లవణాలు తగ్గిపోవడం ద్వారా వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం శరీరంలో కోల్పోయిన ద్రవాలు, లవణాలను త్వరగా పునరుద్ధరించడంలో సహాయపడుతుందని, ఇది అలసట, తలనొప్పి, దాహం వంటి లక్షణాలను తగ్గించి శరీరాన్ని సత్వరం చురుకుగా మారుస్తుంది. ఓఆర్ఎస్ తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విద్యా గోపికృష్ణ పట్వారి, ఎస్. జి. శ్రీకాంత్, కోశాధికారి గోనె శ్రీధర్, టీజి ఆర్టీసి స్టేషన్ మేనేజర్ పి. యాదగిరి, కంట్రోలర్ శ్రీనివాస్, కానిస్టేబుల్ డి. అనిల్ లతో పాటు రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శ్రీను రాజేష్, సాయినాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# పేదల కళ్లలో ఆనందం...

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బట్టల పంపిణీ సర్పంచ్ కొండి నాడ్పి గంగాధర్

**ఆలూర్ మే 3 నేషనలిస్ట్ వాయిస్**

ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలూర్ మండలం గగుపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ కొండి నాడ్పి గంగాధర్, ఉప సర్పంచ్ పాత గంగామణి, పంచాయతీ కార్యదర్శితో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు బట్టలను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండి నాడ్పి గంగాధర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేరడంతో వారి కళ్లలో కనిపిస్తున్న ఆనందం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతు న్నాయని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అద్దె ఇళ్లలో లేదా పూరి గుడిసెల్లో జీవనం సాగించిన నిరుపేదలకు సొంతింటి కల సాకారమ వడంతో వారు ఆనందోత్సాహాలతో ఉన్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు సొంత ఇల్లు కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం,సర్పంచ్, నాయకులు మరియు వినయ్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాత గంగామణి, పంచాయతీ కార్యదర్శి కిషోర్, వార్డ్ సభ్యులు మదరి ఆకాష్, మదరి శంకర్, మదరి రాణి, పోతారాజు, గంగాధర్, రాసా గంగాధర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కమ్మర్‌పల్లి మండలంలో రైతు వారోత్సవాలు ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 3:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా 99 రోజుల కార్యక్రమం కింద రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని.ఈ కార్యక్రమాలు మే 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు మండల వ్యాప్తంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రేపు (సోమవారం,మే 4) మండలంలోని అన్ని రైతు వేదికల వద్ద రైతు సేవలు నిర్వహించనున్నారు.ఈ సేవల సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు,వివిధ శాఖల అధికారులు పాల్గొని రైతులకు ముఖ్యమైన సూచనలు అందించనున్నారు. ముఖ్యంగా రాబోయే వానాకాలం పంటల సాగుపై మార్గదర్శకాలు, నేల ఆరోగ్య పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగం,ప్రకృతి వ్యవసాయం విధానాలు, అలాగే వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా సన్న వరి రకాల సాగుపై అవగాహన కల్పించనున్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని రైతు సోదరులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,అలాగే అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి రమ్యశ్రీ తెలిపారు.



# కాంగ్రెస్ కార్యకర్త వివాహానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు...

**గజ్వేల్ , మే 03,నేషనలిస్ట్ వాయిస్ :**

కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గొడుగు బాబు వివాహం ఆదివారం గజ్వేల్ లోని టివైఆర్ ఫంక్షన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య హాజరై, నూతన వధూవరులైన గొడుగు బాబు -మౌనిక లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఉపసర్పంచ్ దొంతి సత్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, వార్డు సభ్యులు రాయారపు శ్రీనివాస్, కొండ పోషి, ఇండ్ల శ్రీకాంత్, నాగులపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేట ఎమ్మెల్యే కుమారుడి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్

**దేవరకద్ర, మే 3 నేషనలిస్ట్ వాయిస్:**

హైదరాబాద్ లో ఆదివారం జరిగిన అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కుమారుడి వివాహానికి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656